# తెలుగురాష్ట్రం


APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 263 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శుక్రవారం 23 జనవరి 2026 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 263 23-01-2026 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


### విజయ్ పార్టీకి 'విజిల్?', కమల్? పార్టీకి 'బ్యాటరీ టార్చ్?'
## గుర్తులను కేటాయించిన ఇసి



న్యూఢిల్లీ : తమిళనాడులో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హీరో విజయ్ స్థాపించిన తమిళ వెట్రి కజగం (టివికె) పార్టీకి ఎన్నికల సంఘం విజిల్ గుర్తును కేటాయించింది. అలాగే ప్రముఖ నటుడు కమల్‌హాసన్ స్థాపించిన మక్కల్ నీది మయ్యమ్ (ఎంఐఎం) పార్టీకి బ్యాటరీ టార్చ్ గుర్తును కేటాయించింది.కాగా, ఈ ఏడాది పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి.



## మినీ బ్రహ్మోత్సవం..

- తిరుమలలో రథసప్తమికి సర్వం సిద్ధం
- జనవరి 25న తిరుమలలో రథసప్తమి వేడుకలు
- సామాన్య భక్తుల కోసం అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు
- ఒకే రోజులో ఉదయం నుంచి రాత్రి వరకు 8 వాహన సేవలు
- భక్తుల సౌకర్యార్థం భారీగా అన్నప్రసాదం, భద్రతా ఏర్పాట్లు
- జనవరి 24 నుంచి 26 వరకు సర్వదర్శనం టోకెన్ల జారీ నిలిపివేత

**తిరుమల, జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఒకే రోజులో జరిగే మినీ బ్రహ్మోత్సవంగా భావించే రథసప్తమి వేడుకలకు తిరుమల క్షేత్రం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. జనవరి 25న జరగనున్న ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈసారి సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంది. వేడుకల రోజున అన్ని రకాల ఆర్జిత సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు, వీఐపీ బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. రథసప్తమి సందర్భంగా ఒకే రోజులో శ్రీ మలయప్ప స్వామి వారు ఎనిమిది వాహనాలపై మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఉదయం సూర్యప్రభ వాహనంతో సేవలు ప్రారంభమై, రాత్రి చంద్రప్రభ వాహనంతో ముగుస్తాయి. ఈ వేడుకలను వీక్షించేందుకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ పటిష్ఠమైన చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో జనవరి 24 నుంచి 26 వరకు తిరుపతిలో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల జారీని కూడా

- తరువాయి 2లో..

### పారిశ్రామికవేత్తల ఆలోచనలు పంచుకున్న
## గొప్ప వేదిక దావోస్

- యువశక్తి, సమర్ధ నాయకత్వంతో భారత్?లో కంపెనీల స్థాపనకు అవకాశాలు : సీఎం చంద్రబాబు
- ఏపీలో టాటా ప్రాజెక్టుల పూర్తికి సహకారం అందిస్తాం : చంద్రశేఖరన్
- దావోస్‌లో ముఖ్యమంత్రితో టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ భేటీ
- ముగిసిన సీఎం 4 రోజుల దావోస్ పర్యటన...స్వదేశానికి తిరుగుప్రయాణం



**దావోస్, అమరావతి జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రపంచ పారిశ్రామిక రంగంలో వస్తోన్న మార్పులు, పారిశ్రామికవేత్తల ఆలోచనలు తెలుసుకునేందుకు దావోస్ వేదిక ఎంతో ఉపయోగకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీని గ్లోబల్ బ్రాండ్?గా నిలిపేందుకు, కొత్త పాలసీలపై మార్కెట్ స్పందన అంచనా వేయడానికి ఈ పర్యటన ఎంతో దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. 2025 దావోస్ పర్యటనలో నిర్వహించిన చర్చల ఫలితంగా ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీలో గ్రౌండ్ అయ్యాయని సీఎం వెల్లడించారు. దావోస్?లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మర్యాదపూర్వక భేటీ అయ్యారు. ఈ ఏడాది దావోస్ పర్యటనపై ముఖ్యమంత్రిని అడిగి చంద్రశేఖరన్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ...మూడు రోజుల పాటు నిర్వహించిన వేర్వేరు సమావేశాల



- తరువాయి 2లో..

## నేడు నారా లోకేశ్ పుట్టినరోజు...

- సీడీపీ విడుదల చేసిన తెలుగుదేశం పార్టీ
- జనవరి 23న మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు
- ఈ సందర్భంగా ఆయన బర్త్ డే సీడీపీని పంచుకున్న టీడీపీ
- లోకేశ్ పుట్టినరోజు వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాట్లు




**అమరావతి జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రేపు పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా

2లో..

### ముగిసిన విజయసాయిరెడ్డి
## ఈడీ విచారణ

- ఏపీ మద్యం స్కామ్ కేసులో విజయసాయి రెడ్డి ఈడీ విచారణ
- హైదరాబాద్‌లో దాదాపు 7 గంటల పాటు సాగిన విచారణ
- ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసిన ఈడీ అధికారులు
- రూ. 3,500 కోట్ల కుంభకోణం ఆరోపణలపై కొనసాగుతున్న దర్యాప్తు
- కేసులో మరికొందరు నేతలను విచారించే అవకాశం



**అమరావతి జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ఈడీ విచారణ ముగిసింది. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో అధికారులు ఆయనను గురువారం నాడు సుమారు 7 గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించారు. విచారణ అనంతరం ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసుకుని పంపించారు. ఈడీ నోటీసుల మేరకు ఉదయం విచారణకు హాజరైన విజయసాయి రెడ్డిని అధికారులు పలు కోణాల్లో విచారించారు. గత ప్రభుత్వ మద్యం విధానం, విక్రయాలు, నిధుల మళ్లింపు, ఈ వ్యవహారంలో మధ్యవర్తుల పాత్ర వంటి కీలక అంశాలపై ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. అధికారుల ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. అనంతరం ఆయన నుంచి వాంగ్మూలం తీసుకున్న అధికారులు విచారణ ముగించారు. గత వైసీపీ ప్రభుత్వంలో

- తరువాయి 2లో..

## మాట నిలబెట్టుకున్న పవన్...
### శివరాత్రికి ముందే కోటప్పకొండ కొత్త రోడ్డు ప్రారంభం

- కోటప్పకొండ - కొత్తపాలెం రోడ్డును ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్
- రూ. 3.9 కోట్ల పంచాయితీరాజ్ నిధులతో రోడ్డు నిర్మాణం
- శివరాత్రిలోపు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రివర్యులు
- గిరిప్రదక్షణ మార్గం నమూనా లే అవుట్ పరిశీలన
- కోటప్పకొండ జింకలపార్క్ పరిశీలన
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి భక్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.
- కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న శ్రీ పవన్ కళ్యాణ్





**అమరావతి జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కోటప్పకొండ - కొత్తపాలెం గ్రామాల మధ్య పంచాయతీరాజ్ శాఖ నిధులతో నిర్మించిన నూతన రహదారిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గురువారం కోట్పకొండ క్షేత్ర దర్శనం అనంతరం కొండ

- తరువాయి 2లో..

### ప్రతిపక్ష హోదా ఇస్తేనే
## అసెంబ్లీకి వస్తా..
### జగన్ స్పష్టీకరణ

- భూముల సమగ్ర రీసర్వేలో చంద్రబాబుది 'క్రెడిట్ చోరీ' అని తీవ్ర ఆరోపణ
- కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని విమర్శలుపడాది తర్వాత పాదయాత్ర చేపట్టి ప్రజల్లోనే ఉంటానని ప్రకటన
- తన ఎమ్మెల్యేలు సభకు రాకపోవడంపై స్పీకర్ వ్యాఖ్యలకు జగన్ కౌంటర్



**అమరావతి జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడంపై వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గురువారం కీలక ప్రకటన చేశారు. తనకు ప్రతిపక్ష నేత (హోదా) హోదా కల్పిస్తే తప్ప అసెంబ్లీలో అడుగుపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. అధికార కూటమి ప్రభుత్వ అక్రమాలను, తప్పుడు పనులను సభలో ఎండగట్టాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని, అప్పుడే తనకు తగినంత సమయం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడానికి స్పీకర్?కు ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. "అసెంబ్లీలో

- తరువాయి 2లో..

### జులై నాటికి ఏపీలో శక్తిమంతమైన
## క్వాంటమ్ కంప్యూటర్..

- దావోస్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి
- ప్రపంచవ్యాప్తంగా క్వాంటమ్ నిపుణులకు తీవ్ర కొరత ఉందని వెల్లడించిన మంత్రి లోకేశ్
- అమరావతిని క్వాంటమ్ హబ్‌గా మార్చి, కంప్యూటర్ల తయారీ, ఎగుమతే లక్ష్యమన్న లోకేశ్
- ఏపీలో సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ (C4IR) ఏర్పాటుకు చర్యలు

**ఇంధన పరివర్తన, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ఏపీకి డబ్ల్యూఈఎఫ్ సహకారం**




**అమరావతి జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక ముందడుగు వేయనుందని, 2026 జులై నాటికి దక్షిణాసియాలోనే అత్యంత శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్?ను అమరావతిలో ఆవిష్కరించనున్నామని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. స్విట్జర్లాండ్?లోని

- తరువాయి 2లో..

### ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు
## భారీ ఎదురుదెబ్బ...

- ఎన్‌కౌంటర్‌లో 15 మంది నక్సల్స్ మృతి
- మావోయిస్టుల ఏరివేత ముమ్మరం
- సారండా అడవుల్లో భద్రతా దళాల వేట
- 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలన్నది కేంద్రం లక్ష్యం



ఝార్ఖండ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సింగ్?భూం జిల్లాలో భద్రతా దళాలు జరిపిన ఆపరేషన్?లో 15 మంది మావోయిస్టులు హతమయ్యారు. సారండా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, సింగ్?భూం జిల్లాలోని సారండా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో పోలీసులు, సీఆర్?పీఎఫ్ కోబ్రా బలగాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడటంతో, బలగాలు దీటుగా ప్రతిఘటించాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతోంది. 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్ట్ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా

- తరువాయి 2లో..

### దావోస్ వేదికగా
## ఆసక్తికర భేటీ...
### రేవంత్ రెడ్డిని కలిసిన నారా లోకేశ్

- పరస్పర సహకారంతో అభివృద్ధిపై ఇరు నేతల చర్చ
- ఏపీ విద్యా సంస్కరణలు, ఐటీ ప్రగతిని వివరించిన నారా లోకేశ్
- తెలంగాణ స్కిల్ క్యాంపస్‌లను చూడాలని లోకేష్?కు రేవంత్ ఆహ్వానం
- మేడారం జాతరకు రావాలని లోకేష్‌ను ఆహ్వానించిన సీఎం



**అమరావతి జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌వేదికగా తెలుగు రాష్ట్రాల నేతల మధ్య స్నేహపూర్వక భేటీ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ

- తరువాయి 2లో..

# సంపాదకీయం

## పులుల సంరక్షణ .. గణనతో సరి!

ప్రకృతిలో ఉన్న జీవ జాతులు పర్యావరణసమ తుల్యతకు దోహద పడతాయన్న విషయం తెలిసిందే. సంచార సరళిలో జీవించే జనాభా, ఎక్కడో దట్టమైన అడవుల్లో కనుచూపు మేరకు చిక్క కుండా తప్పించుకునే జంతు జాతుల లెక్కలు తేల్చా అంటే మామూలుగా అంచనాలకు అందే విషయంకాదు. దేశవ్యాప్తంగా అడవుల్లో సంచరించే పులుల (ఒఅస్త్రవతీం)సంఖ్య ఏ మేరకు ఉందో చెప్పనలవికాదు. పర్యావరణానికి పులుల(ఒఅస్త్రవతీం)కు అవినాభావ సంబంధం ఉన్న విషయం తెలిసిందే. అడవులను రక్షించుకోవాలంటే జంతువుల మనుగడ సాగాలి. జంతువులను కాపాడుకుంటేనే అడవులు పచ్చగా ఉంటాయి. ప్రకృతి విధ్వంసంలో భాగంగాఅడవులను, కొండ లను ధ్వంసం చేసేక్రమంలో అడవుల్లో దాక్కున్నపులులు నగరాల మీదకు వస్తున్నాయి. వాటిని చూసి వామ్మో పులి, అంటూ జనం పరుగులు పెడుతున్నారు. అడవులు చక్కగా ఉన్నంతకాలం అవి అక్కడే మనగుడ సాగించా యి. ఒక్క పులులే కాదు. సమస్త జంతుజాలం అడవులను వదిలిపెట్టి రాలేదు. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. అవి ఉంటేనే అడవులు, ప్రకృతి పచ్చగా ఉంటాయి. అలాంటి అడవులను యధేచ్ఛగా నరికేస్తు న్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. దీంతో పులులు, చిరుతలు అడపాదడపా అడవుల శివారు గ్రామాల్లోకి వస్తున్నాయి. ఆహారం, నీరుకోసంతంటాలు పడుతున్నాయి. ఇప్పటికే కోతులు మనుష్యులను మించి గ్రామాల్లో సంచరిస్తున్నాయి. వీటిని తరిమికొట్టే చర్యలు తీసుకోవ డం లేదు. దీంతో ఇవి ప్రజల ఆస్తులను, పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ప్రజా జీవనాన్ని భయకంపితం చేస్తున్నాయి. కాగా ఇటీవల పులులు పాదముద్రల ఆచూకీ, లేదా పులులు మైదాన ప్రాంతాలలో తిరుగుతున్నాయ న్న జాడలు కన్పిస్తున్నాయి. అందుచే ఎక్కడి పులులు ఎక్కడికి వస్తున్నాయో తెలియదు. ఇకపోతే తెలుగు రాష్ట్రా ల్లో ఈ మధ్య పులులు, చిరుతల సంచారం అడపాదడపా కనిపిస్తోంది. నల్లమల, తిరుమల కొండలతో పాటు తెలం గాణ జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో వీటి సంచారం బాగా పెరిగింది. అలా అటవీ అధికారుల లెక్కల ప్రకారంఉభయ రాష్ట్రాల్లో పులుల సంచారం ఎక్కువైంది. ఓ వైపు మహా రాష్ట్రలోని తాడోబా నుంచి, మరో వైపు నల్లమల నుంచి టైగర్లు కొత్త అవాసాలను వెతుక్కుంటూ సరిహద్దుల్లోని పలు జిల్లాల్లో తిరుగుతున్నాయి. తాడో బాలో పులుల సంతతి పెరిగిపోవడం. అంతర్గత సంఘ ర్షణల వల్లే పులులు గోదావరి దాటి ఆసిఫాబాద్ జిల్లాలోకి అడుగు పెడుతున్నాయని అంచనా వేసింది. అక్కడి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్మ్ దుగా జిల్లాల్లోకి ప్రవేశిస్తు న్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మహా రాష్ట్ర లేదా ఛత్తీస్గఢ్ నుంచి ఓ పులి గోదావరి దాటి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. సాధారణంగా వేసవి కాలం లో పులులు రిజర్వ్ ఫారెస్ట్ వైపు నుంచి అమ్రాబాద్ వైపు సంగమేశ్వర ప్రాంతం గుండా నదిని దాటుతుంటాము. రెండురాష్ట్రాల సరిహద్దులు దగ్గరగా ఉండటం, అక్కడ నీటి లోతు తక్కువగా ఉండడంతో పులులు కొల్లాపూర్ ఫారెస్ట్ లిమిట్స్ లోని మార్గాన్ని ఎంచుకుంటాయి. ఇప్పుడు పెద్దసంఖ్యలో వస్తున్న పులులను రక్షించడం పెను సవాల్గా మారింది. టైగర్ కారిడార్లోని అడవుల్లో ఇటీవలి కాలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పులులను ట్రాక్ చేస్తున్నారు. వాటి కదలిక లను నిత్యం గమనించేందుకు టైగర్ ట్రాకర్లను సైతం నియమించారు. పులుల సంచారం పెరగడంతోపాటు అప్రమత్తం అయ్యారు. ఇలా కంటి చూపుకందకుండా పారిపోయే పులుల సంగతి పసి కట్టా లన్నా అవి ఎక్కడ ఉన్నాయో, ఎన్నేసి ఉన్నాయో ఆచూకీ తెలియాల్సిందే. ఆ రోజులు రానేవచ్చాయి. ప్రతి నాలు గేళ్లకు జాతీయ పులుల సంరక్షణ అథారిటీ, వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో నిర్వ హించే పులుల గణన కు వేళయింది. ఏదో కాకులు లెక్కల మాదిరి కాకుండా నిర్దిష్టంగా ఎన్నిఉన్నాయో గుర్తించాలదన్న లక్ష్యంతోపాటు వాటి అవసరాల గురించి కూడా సర్వేలోమినహాయిస్తారు. సాంకేతి కతతో పాటు అడవుల్లో ఉన్న జీవజాలం వాటికి తగిన ఆహారం, దొరకుదల వంటి అంశాలన్నీ ఇప్పటి సర్వేలో తేలుతాయి. జంతుజాలానికి ఆహార భద్రత వంటి అంశాల ప్రాముఖ్యత తదితర గమనించదగిన అన్ని విష యాలు ఇందులో ఇమిడి ఉంటాయి. ఇప్పుడున్నది కేవ లం పులుల గణాంక సేకరణకే పరిమితం కాదు. ఇది ఈ ప్రపంచం లోనే అతిపెద్ద వన్యప్రాణుల సర్వే భావించాలి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తు అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలి. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రకృతిని పరిరక్షిం చుకునే క్రమంలో పులులనుకూడా కాపాడుకోవాల్సి ఉంది. ఈ జాతి మనుగడ సాగించేలా పరిస్థితులు కల్పించాలి. పులులను ఉచ్చులో పడేసిచంపడం, కరెంట్ తీగల పెట్ట డంలా చర్యలు తీవ్రంగా పరిగణించాలి. జాగ్రత్తలు తీసు కుంటున్నా వేటగాళ్ల రూపంలో ప్రాణాపాయ పరిస్థితుల ను ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ లో ప్రత్యేక

పరిస్థితులను ఆకళింపు చేసుకుని సర్వే ప్రారం భిస్తున్నారు. ప్రపంచంలోనే అడవుల్లో ఉన్నపులుల జానా భాలో ఎక్కువ భారత్లోనే ఉన్నాయని ఇప్పటికే అంచనాలున్నాయి. 2022 నాటికి 3967 పులులుండగా తాజాసర్వేలో పులుల సంఖ్య ఏపాటిదో తెలుస్తుంది. అప్పు డే పులల సంరక్షణ, నివాస కల్పన వంటి అంశాలపై జాగ్రత్తలు తీసుకోదగిన అంశాలు తీసుకోవచ్చు.

## వైద్య విద్య పరీక్షల తీరుపై మరింత నిఘా

- ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీలో 'రిమోట్ కమాండ్ కంట్రోల్ సెంటర్'ను ప్రారంభించిన మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్
- ఎగ్జామ్స్ నిర్వహణలో పెరగనున్న మరింత పారదర్శకత
- 37 ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల సీసీ కెమెరాలతో ఇక్కడికి అనుసంధానం
- విద్యార్థుల ప్రతి కదలిక కంప్యూటర్లలో నిక్షిప్తం
- కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్కు పాల్పడే వారిపై కఠిన చర్యలు
- వర్సిటీ ద్వారా జరిగే అన్ని రకాల పరీక్ష ల పరిశీలన
- మంత్రి శ్రీ సత్యకుమార్ వెల్లడి





అమరావతి, జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వైద్య విద్య పరీక్షల్లో పారదర్శకతను పెంచే చర్యల్లో భాగంగా ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో 'రిమోట్ కమాండ్ కంట్రోల్'ను ఏర్పాటుచేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్రంలోని 37 ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో జరిగే యూజీ, పీజీ మెడికల్ వార్షిక/సప్లిమెంటరీ పరీక్షల తీరును సీసీ కెమెరాల ద్వారా విశ్వవిద్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తుంటారని తెలిపారు దీనివల్ల కాపీయింగ్ వంటి ఘటనలకు అవకాశం ఉండదని తెలిపారు. గతానుభవాల దృష్ట్యా వైద్య విద్య పరీక్షల్లో కాపీయింగ్ నిరోధానికి ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లోని పరీక్షలు జరిగే గదుల్లో ఉండే సీసీ కెమెరాలకు విశ్వవిద్యాలయంలోని రిమోట్ కమాండ్ కంట్రోలు రూముకు అనుసంధానం చేసినట్లు మంత్రి తెలిపారు. విశ్వవిద్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమును మంత్రి శ్రీ సత్యకుమార్ గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకర్లతో మాట్లాడుతూ అన్ని కోర్సుల్లో కలిపి వార్షిక, సప్లిమెంటరీ పరీక్షల కింద ఏడాదికి సుమారు 60వేల మంది పరీక్షలు రాస్తుంటారని తెలిపారు. ఎంబీబీఎస్, పీజీ పరీక్షల నుంచి దశల వారీగా డెంటల్ ఆయుర్వేద, హోమియో, నర్సింగ్ ఇతర కోర్సుల్లో చదివే విద్యార్థులకు నిర్వహించే పరీక్షలను సైతం రిమోట్ కమాండ్ కంట్రోల్ రూము ద్వారా పర్యవేక్షిస్తామని వివరించారు. ప్రస్తుతానికి 5 వైద్య కళాశాలల్లో ప్రస్తుతం జరిగే పరీక్షల తీరును గమనించడం ప్రారంభించినట్లు తెలిపారు. కాలేజీల సంఖ్య క్రమంగా పెరుగుతుందన్నారు. ఈ రిమోట్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రస్తుతం ఉన్న విధానానికి అదనంగా ఉంటుందన్నారు. ఈ సెంటర్ ఏర్పాటుతో పరీక్షల నిర్వహణలో పాల్గొనే వారు మరిశీత అప్రమత్తం అవుతారని తెలిపారు. మానవ వనరులు వృధా కాకుండా ఉంటాయని చెప్పారు.

### 70రోజుల వరకు నిక్షిప్తం!

కళాశాలలోని గదుల్లో పరీక్షలు రాసే విద్యార్థుల కదలికలు కమాండ్ కంట్రోల్ రూములోని కంప్యూటర్లలో నిక్షిప్తమవుతాయి ఇక్కడ జరిగే రికార్డింగ్ (దృశ్యాలు) 70 రోజుల వరకు అందుబాటులో ఉంటుంది రికార్డింగ్లోని దృశ్యాలు చెడిపోని విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు. కళాశాలల్లోని గదుల సామర్థ్యాన్ని అనుసరించి సీసీ కెమెరాలను ఉపయోగిస్తున్నారు. ప్రతి వైద్య కళాశాలలో సగటున 25 సీసీ కెమెరాలు ఉంటాయి. కమాండ్ కంట్రోల్ రూములో మొత్తం ఆరు స్క్రీన్ల వీడియో వాల్ తోపాటు పది కంప్యూటర్లు ఉన్నాయి. వీటిని ఉద్యోగులు నిశితంగా పరిశీలన చేస్తుంటారు. కళాశాలల్లో సీసీ కెమెరాలు పనిచేయకుండా ఉన్నా... వెంటనే కమాండ్ కంట్రోల్ రూములోనికి వారికి ఏఐ ద్వారా తెలిసేలా చర్యలు తీసుకున్నారు. ఉద్యోగులకు ర్యాండమ్ విధానంలో విధులను కేటాయిస్తారు. ఒకవేళ కళాశాలలో ఇంటర్నెటు కనెక్షన్ పనిచేయని సమయంలో జరిగిన దృశ్యాలు సైతం కనిపించేలా చర్యలు తీసుకున్నారు. పరీక్షలు ముగిసిన అనంతరం ప్రస్తుత విధానంలో మాదిరిగా కళాశాలల యాజమాన్యాలు సీసీ కెమెరాల వినియోగ హార్డ్ డిస్కును విశ్వవిద్యాలయానికి పంపించాల్సిన అవసరం ఉండదు.

### అన్ని పరీక్షలను రిమోట్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిశీలించేలా చర్యలు!

ఓరిగో బిజ్ సొల్యూషన్స్ సిస్టమ్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ కార్యకలాపాలు కొనసాగుతాయి. దూరాంక్ సంస్థ వారు సాఫ్ట్వేర్ అందించారు. "కేంద్రం ఏర్పాటుకు రూ.30 లక్షల వరకు ఖర్చు అయింది. రెండేళ్ల నిర్వహణ కింద రూ.1.5కోట్ల వరకు ఖర్చు అవుతుంది విశ్వవిద్యాలయం ద్వారా జరిగే ఇతర పరీక్షలను కూడా రిమోటు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిశీలించే విధంగా చర్యలు తీసుకుంటాం' అని విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి వివరించారు. విలేకరుల సమావేశంలో యూనివర్సిటీ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ శ్రీకాంత్ ఏపీ వైద్య మండలి చైర్మన్ శ్రీహరిరావు పాల్గొన్నారు.



## దుష్ప్రచాలను పార్టీ శ్రేణులు ఖండించాలి : పవన్ కల్యాణ్



అమరావతి, జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

:జనసేన పార్టీపై ఎటువంటి దుష్టశక్తుల ప్రభావం పడకుండా జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు కాపు కాస్తున్నారని... పార్టీ పట్ల వారికున్న నిబద్ధత చాలా గొప్పదని ఏపీ డిప్యూటీ సీఎం ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. పార్టీకి చెందిన కొందరు కీలక నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. సంస్థాగత అంశాలపై నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో వ్యక్తుల మధ్య జరిగే ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేన పార్టీకి ఆపాదించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కిరాయి వక్తలు, కిరాయి మాధ్యమాలు కలిసి పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రత్యేకంగా వివాహేతర సంబంధాలు వంటి వ్యక్తిగత అంశాలను కూడా జనసేనపై రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని పవన్ పేర్కొన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ విధమైన నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి దుష్ప్రచారాలను పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాలని సూచించారు.

## హోంమంత్రి అనితను కలిసిన కానిస్టేబుల్ జయశాంతి

**జయశాంతి కుటుంబం యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి.**

**మంత్రిని కలవడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన జయశాంతి.**







విజయవాడ జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కానిస్టేబుల్ జయశాంతి ఏపీ హోంమంత్రి వంగలపూడి అనితను గురువారం ఉదయం విజయవాడలో కలిశారు. ఆమెతో కలిసి మంత్రి అనిత అల్పాహారం చేశారు. రంగంపేటకు చెందిన జయశాంతి ఇటీవల విధి నిర్వహణలో లేకపోయినా బిడ్డను చంకనెత్తుకుని ట్రాఫిక్ ను చక్కదిద్దారు. విషయం తెలుసుకున్న మంత్రి అనిత రెండ్రోజుల క్రితం ఆమెకు ఫోన్ చేసి అభినందించారు. ఆ సంభాషణలో మంత్రిని కలవాలనుందని జయశాంతి కోరారు. ఈ నేపథ్యంలోనే కానిస్టేబుల్ ను పిలిపించుకొని వారితో కలిసి అనిత అల్పాహారం చేశారు. ఆమె కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.జయశాంతి పిల్లలతో మంత్రి సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత కానిస్టేబుల్ జయశాంతి కుటుంబ సభ్యులను సత్కరించారు. మంత్రిని కలవడం పట్ల జయశాంతి ఆనందం వ్యక్తం చేశారు.



# విద్యార్థుల స్థాయి ఆధారంగా బోధన చేయాలి



## విద్యార్థుల స్థాయి పరిశీలించిన ఎంఈఓ

**చింతలపూడి న్యూస్, తెలుగు రాష్ట్రం ప్రతినిధి.**

విద్యార్థుల స్థాయి ఆధారంగా విద్యా బోధన చేసినప్పుడే విద్యార్థుల అభ్యసన స్థాయి పెరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి జంగం రవీంద్ర పిలుపునిచ్చారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గ్యారంటీ ఎఫ్ ఎల్ ఎన్ జరుగుతున్న విధానాన్ని ఉపాధ్యాయులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఒకటవ తరగతి విద్య పునాదిగా ఉంటుందని విద్యార్థికి భాష, గణితంలో అవసరమైన ప్రాథమిక పరిజ్ఞానాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఓర్పు సహనం ఆభరణాలుగా ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో నమ్మకం కలిగించేలా బోధన చేయాలన్నారు. అప్పుడే ప్రాథమిక పాఠశాలలు పూర్వ వైభవం పొందుతాయన్నారు. ప్రస్తుతం ఉన్న ఎన్రోల్మెంట్ ఆందోళనకరంగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల కృషి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో ప్రభుత్వ పాఠశాలలు పూర్వ వైభవం సంతరించుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు. జి ఎఫ్ ఎల్ ఎన్ 75 రోజుల కార్యక్రమం తప్పకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ధర్మాజీగూడెం నందు తరగతి వారీగా విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో పరిశీలించారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎంఈవో మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు ఎవరు స్ట్రీమ్ స్థాయిలో ఉండకుండా చూడాలని పలు సూచనలు అందించారు. 87 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ప్రతి తరగతిలో స్ట్రీమ్ విద్యార్థుల స్థాయి పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో సిఆర?ంటి జి కుమార్ మంగళం, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్కే షాహిదా బేగం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బొమ్మి ఇజ్రాయిల్‌కు మతిభ్రమించింది

- అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు
- క్షమాపణలు చెప్పకపోతే తీవ్ర పరిణామాలు

**ఉప్పలగుప్తం జనవరి 22(తెలుగురాష్ట్రం ప్రతినిధి )**



ఎమ్మెల్సీ బొమ్మ ఇజ్రాయిల్‌కు మతి భ్రమించిందని ఆంధ్ర గోవా కోకో బీచ్ నిర్వహణ కమిటీ సభ్యులు తీవ్రం ఆగ్రహ వ్యక్తం చేశారు. గురువారం సూరసేన యానం బీచ్‌లో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడారు. ఉప్పలగుప్తం మండలం సూరసేన యానాం ఆంధ్ర గోవా కోకో బీచ్‌లో అమలాపురం శాసనసభ్యులు ఐతాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో అత్యంత అంగరంగ వైభవంగాసంక్రాంతి సంబరాలు జరిగాయన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి లక్షలాదిమంది సందర్శకులు సూరసేన యానం బీచ్‌ను సందర్శించి సంక్రాంతి సంబరాలలో పాల్గొని సందడి చేశారన్నారు. సంబరాల ఏర్పాట్లను, అభివృద్ధిని ప్రశంసించారని దీనిని చూసి ఓర్వలేక కులాల మధ్య చిచ్చుపెట్టి అడ్డదారిలో ఎమ్మెల్సీ పదవి పొందిన బొమ్మి ఇజ్రాయిల్ కుట్రలు చేస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కమిటీ సభ్యులు ఆరోపించారు. నిరాధారమైన తప్పుడు ఆరోపణ చేసిన ఇజ్రాయిల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం సంక్రాంతికి ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు ఒక సంవత్సర కాలంలోనే ప్రజల మన్ననలను పొంది రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిందని ఎమ్మెల్యే ఆనందరావు కృషితో ఎప్పుడూ లేని విధంగా ఎస్.యానాం బీచ్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని అన్నారు. దీనిని గుర్తించి లక్షలాదిమంది ప్రజలు సందర్శకులుగా విచ్చేసారని ఇలాంటి అభివృద్ధిని చూసి అభినందించాల్సిన ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ ఒక్కసారి కూడా బీచ్‌ను సందర్శించకుండా మతిభ్రమించినట్టు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు జిల్లా అధికార యంత్రాంగం, ప్రతిపక్ష రాజకీయ నాయకులతో పాటు అందరూ ప్రశంసలు కురిపించారని, ఘనంగా జరిగిన సంక్రాంతి సంబరాలను ఆస్వాదించారని దీనివల్ల ఎస్ యానానికి పర్యాటక ప్రాంతంగా ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా అడ్డదారిలో పదవి పొందిన ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ కుట్రపూరితమైన అసత్య ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. ప్రజలందరూ బీచ్‌ను సందర్శించి ఆహ్లాదంగా విహరిస్తే సంక్రాంతి సంబరాలలో వ్యభిచారం అసాంఘిక కార్యకలాపాలు జరిగాయని ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నారన్నారు. గతంలో జూదం పేకాటలు అశ్లీల నృత్యాలు ఆడిన ఘనత బొమ్మలాట బొమ్మి ఇజ్రాయిల్‌కే దక్కుతుందన్నారు కుట్రపూరితంగా చేసిన ఈ వ్యాఖ్యలు తక్షణం వెనక్కి తీసుకోవాలని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు రవ్వ జాయింట్ వెంచర్ నుండి వచ్చే సిఎస్ఆర్ నిధులను గత ప్రభుత్వం విస్మరించి ఎస్.యానాం అభివృద్ధిని దూరం పెట్టారని ఆ నిధులను మరల పునరుద్ధరించి ఎమ్మెల్యే ఆనందరావు పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరినీ ఐక్యంచేసి ఎస్.యానం బీచ్‌ను, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అలాంటి అభివృద్ధిని తప్పుడు ఆరోపణలు చేసి విమర్శ చేస్తే తగిన గుణపాఠం చెబుతామని ఇజ్రాయిల్‌ను హెచ్చరించారు. మహిళలను కించపరిచేలా మాట్లాడిన ఇజ్రాయిల్ తక్షణం క్షమాపణలు చెప్పకపోతే మహిళలు ప్రజలందరూ ఇజ్రాయిల్ ఇంటిని ముట్టడించడానికి వెనుకాడం అని తీవ్ర ఆగ్రహంతో హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ యానం గ్రామస్తులు ఆంధ్రా గోవా కోకో బీచ్ నిర్వహణ కమిటీ సభ్యులు లంకె భీమరాజు జోగి రాజా దంగేటి చిట్టిబాబు చిలుకూరి రాంబాబు పలచోళ్ళ పద్మనాభం పెట్ట అప్పారావు అయితాబత్తుల రాజశేఖర్ రేవు తిరుపతిరావు పినిశెట్టి నరసింహారావు పలచోళ్ళ బుజ్జి పలచోళ్ళ గోపి సత్తి చిన్న. ఉండ్రు సామ్యూల్ అయితాబత్తుల రాధాకృష్ణ మాగాపు శ్రీను నవ్వంద్రు ఆనంద్ చీకట్ల ఏడుకొండలు కోటిపల్లి రాజా పలచోళ్ళరంగారావు రాపాకు నాగేశ్వరరావు. మన్నె వాసు పలచోళ్ళసురేష్ పలచోల కృష్ణ సత్తి రాజా ముత్తాబత్తుల శ్రీను కాండ్రేకుల ఏడుకొండలు చీకట్ల శ్రీను సత్తి అన్నవరం అయితా బత్తుల ఏడుకొండలు. చీకట్ల కన్నా.తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న బాలికల వసతగృహ నిర్వహణలో

# అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

### డి బి ఎమ్ ఎస్ . పి డి ఎస్ యూ డిమాండ్..

**అమలాపురం జనవరి 22(తెలుగురాష్ట్రం ప్రతినిధి )**

ఐ సి డి ఎస్ (స్త్రీ శిశు సంక్షేమ శాఖ ) ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ప్రత్యేక విభిన్న బాలికల వసతి గృహం లో ఉద్యోగాల రిక్రూట్మెంట్ లో జరిగిన అవకతవకలు గూర్చి విచారణ జరిపించాలని విద్యార్థి మహిళా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు అమలాపురం తారకరామానగర్ లో గత సంవత్సరం అక్టోబర్ నెలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా నీడ్ స్వచ్ఛంద సంస్థ (విజయ నగరం )వారికి బాలికల ప్రత్యేక వసతి గృహం ప్రోగ్రాం ను ఐ సి డి ఎస్ ద్వారా ఇవ్వడం జరిగింది. ఈ నీడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రత్యేక బాలికలకు మెరుగైన సేవలు అందించుటకు, సమాజంలో వివక్షతకు దూరంగా ఉంచుటకు వీరిని చూసేందుకు సిబ్బందిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది ఈ సిబ్బంది విద్యార్హత తో పాటు జాలి, దయ, కరుణ కలిగిన వారికి ఈ ఉద్యోగాలు ఇవ్వవలసి వుంది!కానీ ఈ నీడ్ ప్రత్యేక బాలికల వసతి గృహంలో ఉద్యోగాలు రిక్రూట్ మెంట్ చేసుకొనుటకు ఒక్కొక్క పోస్ట్ నకు లక్ష రూపాయలుకు పైగా వసూలు చేసి అక్రమంగా ఈ ఉద్యోగాలను కట్టబెట్టినారని దళిత బహుజన మహిళా శక్తి. ప్రగతిశీల ప్రజాస్వామ్య



విద్యార్థి సంఘం నాయకుల నిజానిర్ధారణలో తేలింది! గురువారం అమలాపురంలో ఉన్న వసతి గృహాన్ని సందర్శించిన సందర్భంగా అనేక విషయాలు బయటపడ్డాయి ఉద్యోగాల రిక్రూట్మెంట్ కూడా చాలా రహస్యం గా ఈ నీడ్ స్వచ్ఛంద సంస్థ వారు నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక బాలికల వసతి గృహం పిల్లలు సంఖ్య 8 మంది మాత్రమే వున్నారు!కానీ రిజిస్టర్ లో ఎక్కువమంది పిల్లల్ని చూపిస్తున్నారు!ఈ నీడ్ (విజయనగరం )సంస్థ వారు ఈ ఉద్యోగాలను అమ్ముకొనుటలో ప్రైవేట్ వ్యక్తులను ఏర్పాటు చేసుకుని లక్షలాది రూపాయలు దండుకోవడం జరిగిందని, మరియు ఈ బాలికల ప్రత్యేక వసతి గృహం స్థానికులకు ఇవ్వకుండా స్థానికేతరులకు ఇచ్చినారు! రాత్రిపూట ఈ వసతి గృహంలోనికి పురుషులు వస్తున్నారని దళిత బహుజన మహిళా శక్తి కన్వీనర్ కొంకి రాజామణి, పి డి ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతి రావు, ఆరోపించారు!ఈ నీడ్ (విజయనగరం ) స్వచ్ఛంద సంస్థ ఉద్యోగాల రిక్రూట్ మెంట్ పై జరిగిన అవకతవకల పై విచారణ జరిపిశాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సింది గా ఐసీడీస్ పి డి కే నాగమణి ని కలసి వినతి పత్రం అందించారు! ఈ కార్యక్రమంలో కొంకి రాజామణి, రేవు తిరుపతి రావు, ముత్తాబత్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు!

## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే

# అసత్య ఆరోపణలు..

### ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయల్ తీరుపై దళిత,జనసేన నేతల తీవ్ర ఆగ్రహం!

**అమలాపురం జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



అమలాపురం నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే ఆనందరావుపై బురద జల్లడం మానుకోవాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయల్‌కు దళిత నేతలు జనసేన ఎస్సీ నాయకులు ఘాటుగా హెచ్చరించారు.అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎస్. యానాం బీచ్‌లో ఎమ్మెల్యే ఆనందరావు ఆధ్వర్యంలో సుమారు 5 లక్షల మంది ప్రజల మధ్య వైభవంగా జరిగిన సంక్రాంతి వేడుకలను చూసి ఓర్వలేకనే ఇజ్రాయల్ అసత్య విమర్శలు చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆనందరావు చల్లపల్లి - ఎస్. యానాం ప్రాంతాల్లో రైతుల కోసం రోడ్లు వేయించి, ఆక్వా రైతులు తమ ఉత్పత్తులను నేరుగా అమ్ముకునేలా సౌకర్యాలు కల్పించారు.

**గతాన్ని గుర్తుచేస్తూ ఘాటు విమర్శలు:**

గతంలో అల్లవరం మండలంలో కోడిపుంజులు పట్టుకుని తిరగడం, గుండాట బోర్డుల వద్ద డబ్బులు పోగొట్టుకోవడం, స్టేజీల మీద రికార్డింగ్ డ్యాన్సులు వేసిన చరిత్ర ఇజ్రాయల్‌ది కాదా అని నేతలు ప్రశ్నించారు. సంస్కృతి గురించి మాట్లాడే హక్కు ఆయనకు ఎక్కడిదని నిలదీశారు.

**అవినీతి ఆరోపణలపై బహిరంగ సవాల్:**

కాంట్రాక్ట్ పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న ఎమ్మెల్సీ, దమ్ముంటే సాక్ష్యాధారాలతో నిరూపించాలని, లేదంటే నోరు మూసుకోవాలని నేతలు సవాల్ విసిరారు.

**అధికారుల పనితీరుపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు:**

నియోజకవర్గ అభివృద్ధి కోసం రేయింబవళ్లు కష్టపడుతున్న అధికారులను కూడా విమర్శించడం ఇజ్రాయల్ అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. ఎమర్జెన్సీ పనులను సమర్థవంతంగా చేసేవారికే అప్పగిస్తారని స్పష్టం చేశారు.

**మరోసారి ఇలాగే ప్రవర్తిస్తే బడిత పూజ తప్పదు:**

ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయల్ తన పద్ధతి మార్చుకోవాలని, లేదంటే భవిష్యత్తులో రాజకీయంగా భూస్థాపితం అవుతారని హెచ్చరించారు. మరోసారి ఇలాంటి పిచ్చి మాటలు మాట్లాడితే ప్రజల తరపున “బడిత పూజ” తప్పదని ఘాటుగా హెచ్చరించారు.

**నిరసన తెలిపిన ముఖ్య నాయకులు:**

పాత్రికేయుల సమావేశంలో నాయకులు ఇసుకపట్ల రఘు బాబు, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, పరమట చిట్టిబాబు, అయితాబత్తుల వెంకట రామారావు, రొక్కాల నాగేశ్వరరావు, సికిలే చిట్టిబాబు, గుత్తాల బోసు, సాక రాంబాబు, వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ, రేవు తిరుపతిరావు, సాక బాలరాజు, తాళ్ల రవి, జంగా శ్రీను, పోలమూరి సత్యనారాయణ, పోలమూరి బాబురావు, సాధనాల చిన సత్యనారాయణ, రొక్కల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బొమ్మి ఇజ్రాయల్‌కు

## కూటమి నేతల

# ఘాటు హెచ్చరిక!

**అమలాపురం జనవరి 22(తెలుగురాష్ట్రం ప్రతినిధి )**



అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుపై, నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయల్ చేస్తున్న అసత్య ఆరోపణల పట్ల కూటమి (దళిత జనసేన) నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఇజ్రాయల్ తన వైఖరి మార్చుకోకపోతే రాజకీయంగా భూస్థాపితం చేస్తామని, వీధుల్లో తిరగనివ్వకుండా ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఈ ఏడుపు! అని మండిపడ్డారు. ఎస్.యానాం బీచ్‌లో ఎమ్మెల్యే ఆనందరావు నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు 5 లక్షల మందికి పైగా హాజరై సక్సెస్ చేయడాన్ని ఇజ్రాయల్ జీర్ణించుకోలేకపోతున్నారు. గత ప్రభుత్వం పర్యాటక రెస్టారెంట్లను ధ్వంసం చేస్తే, ఈ ప్రభుత్వం పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తోందని, ఇది చూసి ఓర్వలేకనే నిందలు వేస్తున్నారని నేతలు విమర్శించారు. చల్లపల్లి - ఎస్.యానాం రైతులకు రోడ్లు వేయించి, ఆక్వా ఉత్పత్తుల రవాణాకు సౌకర్యం కల్పించిన ఘనత ఎమ్మెల్యేదేనని పేర్కొన్నారు.

**నీ చరిత్ర అంతా ‘బ్లాక్ మెయిల్’ బతుకే!**

గతంలో తిరుపతి లెటర్లు అమ్ముకున్నందుకు టీటీడీ ఇజ్రాయల్‌ను నిషేధించిన విషయాన్ని నేతలు గుర్తుచేశారు. అల్లవరం మండలంలో కోడిపుంజులు పట్టుకుని తిరగడం, గుండాట బోర్డుల వద్ద డబ్బులు పోగొట్టుకోవడం, స్టేజీలపై రికార్డింగ్ డ్యాన్సులు వేయడం వంటి పనులు చేసిన వ్యక్తికి సంస్కృతి గురించి మాట్లాడే హక్కు లేదని నిలదీశారు.దేవాలయ భూముల్లో కోడి పందాలు, జూదాలు ఆడించిన చరిత్ర ఇజ్రాయల్‌ది కాదా అని ప్రశ్నించారు. పోలీస్ అధికారులను ‘బ్రోకర్లు’ అని సంబోధించడం ఇజ్రాయల్ దిగజారుడుతనానికి నిదర్శనమని, అసలైన బ్రోకర్ పనులు చేస్తూ ఎదిగింది ఆయనేనని మండిపడ్డారు.

**దమ్ముంటే అవినీతిని నిరూపించు!**

కాంట్రాక్ట్ పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న ఎమ్మెల్సీ, దమ్ముంటే సాక్ష్యాధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. అభివృద్ధి కోసం కష్టపడుతున్న అధికారులను టార్గెట్ చేయడం మానుకోవాలని, లేదంటే రోడ్ల మీద ప్రజల తిరిగనివ్వరిని హెచ్చరించారు. దేవాదాయ శాఖ భూమిలో కోడి పందాలు, గుండాటలు వద్దు అంటే టిడిపి మండల అధ్యక్షులు పై ఎస్ సి, ఎస్ టి కేసు పెట్టావు. నీ ప్రభుత్వం లో నీ మంత్రి అవినీతి పై విచారణ చేయిద్దాం. దళిత వాలంటీర్ జనుపల్లి దుర్గా ప్రసాద్ హత్య జరిగినప్పుడు కనీసం పట్టించుకోని వ్యక్తి వి నీవు ఇప్పుడు దళిత అధికారులపై విషం చిమ్మడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. నిరసన తెలిపిన ముఖ్య నేతలు కూటమి నాయకులు అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు పెచ్చెట్టి విజయలక్ష్మి, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, దండోరా నాయకులు లూటుకుర్తి చిన్న, జనసేన కౌన్సిలర్ ఏడిద శ్రీను, వీర మహిళా కొప్పుల నాగ మానస, బీజేపీ నాయకులు మోకా సుబ్బారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికార జయలక్ష్మి, దేశంశెట్టి లక్ష్మి నారాయణ, జనసేన నల్లా శ్రీధర్, నల్లా చిట్టి బాబు,నడింపల్లి సుబ్రహ్మణ్యం రాజు, తిక్కిరెడ్డి నేతాజీ, బొర్రా ఈశ్వరరావు, పెద్దిరెడ్డి రాము, ఆకుల సూర్యనారాయణ మూర్తి, చిక్కం సుధా సూరిమోహన్, ఆకుల బుజ్జి, పోలిశెట్టి బాబులు,పిండి రాజా తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులను చులకన చేస్తే సహిచ్చేది లేదు...

### ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ వ్యాఖ్యలపై చాంబర్ ఆఫ్ కామర్స్ ఖండన

**అమలాపురం జనవరి 22(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సంక్రాంతి సందర్భంగా ఎస్.యానంలో ఆంధ్రా గోవా బీచ్ వద్ద నిర్వహించిన సంక్రాంతి సంబరాలపై ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ తీవ్రంగా ఖండించింది. వ్యాపారుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు ఎమ్మెల్సీ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బోణం సత్యవరప్రసాద్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోనసీమకే తలమానికంగా అంగరంగ వైభవంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాల విజయాన్ని జీర్ణించుకోలేకనే వైసీపీ శ్రేణులు ఎమ్మెల్యే ఆనందరావుపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. వ్యాపారులను అవమానించేలా మాట్లాడటం సరైన పద్ధతి కాదని, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు.ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ సలహాదారులు కంచిపల్లి అబ్బులు, కార్యదర్శి కొమ్మల వెంకటాచల ప్రసాద్, రాష్ట్ర బులియన్ అసోసియేషన్ కోశాధికారి, ఛాంబర్ సభ్యులు శేట్ అనిల్ కుమార్, వెండి--బంగారు వర్తక సంఘం అధ్యక్షుడు ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి, టిడిపి నేతలు వలవల శివరావు, చిక్కాల ముద్దుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల చెరువుల అనుమతికి కృషి



**మొగల్తూరు, జనవరి 22(తెలుగురాష్ట్రం విలేఖరి):** సంక్రాంతి గతంలో కంటే ప్రజలు ఘనంగా జరుపుకున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి అలాగే మత్స్యకారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఉభయ జిల్లాల మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షులు మైలా వసంతరావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం శాసనసభ్యులు విప్ బొమ్మిడి నారాయణ నాయకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉభయ జిల్లాల మత్స్యకార సహకార సంఘాల చైర్మన్ మైలా వసంతరావు మత్స్యకారుల అభివృద్ధికి చేస్తున్న సేవకు మత్స్యకారుల ఉభయ జిల్లాల అధ్యక్షునిగా పదవి వరించిన అప్పటినుండి మత్స్యకార జీవితాలలో వెలుగులు నింపేలా పలు కార్యక్రమాలు చేస్తున్నందుకు వసంతరావును అభినందించారు. ఈ సందర్భంగా మత్స్యకారుల అభివృద్ధికి ప్రత్యేకంగా చెరువులు పర్మిషన్లు ఇప్పించే విధంగా చర్యలు చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారుల అభివృద్ధికి మరింత వేగవంతంగా ప్రభుత్వపరంగా చేస్తున్న ఉభయ జిల్లాల అధ్యక్షుడికి జిల్లా కలెక్టర్ నాగరాణి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఏ.డి ఎల్ ఎల్ రాజు, జిల్లా కలెక్టర్ ఆఫీస్ సిబ్బంది, పలువురు మత్స్యకార నాయకులు వసంతరావును అభినందించారు.

# కోట్లమ్మ ఆశీస్సులతో అభివృద్ధి చెందాలి

### -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** కోట్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతనతో ఆనందమయ జీవితం గడపాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను గ్రామ దేవత కోట్లమ్మ జాతర మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ గ్రామ దేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మ వారి జాతర అందరికీ భోగభాగ్యాలు కలిగించాలని, ఆరుగొలను గ్రామం సుభిక్షంగా ఉండాలన్నారు. జాతర స్ఫూర్తితో గ్రామ ప్రజలందరు ఐకమత్యంతో ఊరి బాగు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడపా ప్రసాద్, పుల్లా బాబి, వర్తనపల్లి కాశి, అడప వీరన్న, పీతల బుచ్చిబాబు, చిక్కాల చిరంజీవి, అడపా వెంకన్న బాబు, గొర్రెల నాని, అడపా అప్పలరాజు, కొండయ్య, సత్యనారాయణ, ముత్యాల నాగార్జున, దూలం విజయ్ కుమార్, వీరమల్లు రాంపండు, నూకల బుల్లయ్య, ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ, అడప పండు తదితరులు పాల్గొన్నారు.

# మమత స్వచ్ఛంద సేవా సమితికి సేవా ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారం



**పి.గన్నవరం, జనవరి 22 (తెలుగురాష్ట్రం విలేకరి):** తెలుగు అసోసియేషన్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో కళా రత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారం సభలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం మండలం నరేంద్రపురం గ్రామానికి చెందిన కోరుకొండ జాన్ కు సేవా ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారం ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళ కమాండెంట్ ఎస్పీ రాజమహేంద్రవరం డాక్టర్ కొండ నరసింహారావు, అలివేలు మంగాదేవి దంపతులు, అంతర్జాతీయ మహిళా శిల్పి శిల్పకళ రత్నం బి. దేవికా రాణి ఉదయార్, శ్రీనాధుని వారసులు కావూరి శ్రీనివాస శర్మ, ఏనూగులక్ష్మల కవి వారసులు డాక్టర్ ఏనుగు శివరామ ప్రసాద్, భక్త రామదాసు వారసులు కంచర్ల శ్రీనివాసరావు కవి నరసింహ మూర్తిని అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభా పునస్కారంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జంట కవులు బివివి సత్యనారాయణ, నల్లా నరసింహామూర్తి, వెంకట్ పాలమూరి, కోలాటి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

### -అధికారులకు ఎమ్మెల్యే బొలిశెట్టి ఆదేశాలు



**తాడేపల్లిగూడెం, జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తాడేపల్లిగూడెం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని హాలులో ఎంపీపీ పొనుకుమాటి శేషులత అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు గడువులోపు వినియోగించుకోకపోతే వెనక్కి మళ్ళి పోతాయని, అధికారులు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఈ విషయంపై అవగాహన కలిగి అభివృద్ధి పనులు పూర్తయ్యే విధంగా బాధ్యత వహించాలన్నారు. ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి ఆలస్యంగా వస్తే సమస్యలు ఎలా చర్చిస్తారని, అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నించారు. తాడేపల్లిగూడెం మండలంలో వివిధ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు జరుగుతున్న తీరుపై ప్రతిరోజు సమీక్ష చేయాలని కోరారు. పనుల అత్యంత నాణ్యంగా ఉండే విధంగా దీర్ఘకాలం మన్నే విధంగా సర్పంచులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎర్రకాలువ ముంపు నివారణ పనులకు రూ. 2.88 కోట్లు మంజూరయ్యాయని,టెండర్లు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఎర్రకాలువ పరివాహక ప్రాంతంలో ఉన్న సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. మాధవరం రోడ్డు, అప్పారావుపేట వీరంపాలెం రోడ్డు, మండలంలో గోకులం షెడ్లు మార్చిలోపు పూర్తి చేయాలన్నారు. ఇళ్ల స్థలాలు త్వరలోనే ఇస్తామని తెలిపారు. జగ్గన్నపేట తదితర ప్రాంతాల్లో తాడిపూడి కాలవ మట్టి దోపిడీని అరికడతామని, ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే భారీగా మట్టి దోపిడీ జరిగిందని దీనిపై విచారణ జరుగుతుందన్నారు. ఎవరైనా తవ్వకాలకు పాల్పడితే లారీలను సీజ్ చేయడంతో పాటు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖరం, స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జునరావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# బలుసులమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

### -తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు

**తాడేపల్లిగూడెం, జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**



తాడేపల్లిగూడెం పట్టణ పురదేవత బలుసులమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా స్థానిక రేలంగి చిత్ర మందిర్ వెనుక, భాగ్యలక్ష్మి పేటలో అమ్మవారి గాజులు, పసుపు కుంకుమ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరంగం అంజి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డ్ చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ బలుసులమ్మ అమ్మవారి ఆశీర్వచనాలతో నియోజకవర్గంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో తులతూగాలన్నారు. పుష్కర కాలం తరువాత వచ్చిన జాతరను ఎంతో వైభవంగా నియోజకవర్గం అంతటా జరుపుకునేలా ఏర్పాట్లు చేస్తున్న బలుసులమ్మ దేవాలయ కమిటీ సభ్యులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తన అన్నయ్య సూరిబాబు గతంలో అమ్మవారికి లక్ష గాజులు ఇచ్చారని కమిటీ సభ్యులు తన దృష్టికి తీసుకొచ్చారని, ఆయన పేరు మీద తాను అమ్మవారికి లక్ష గాజులు ఇస్తానని ప్రకటించారు. అమ్మవారి సేవలో తరించే అవకాశాన్ని తనకు కల్పించిన ఆలయ కమిటీ సభ్యులందరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అమ్మవారి జాతర మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని దిగ్విజయం చేయాలని సూచించారు. అనంతరం అమ్మవారి గాజులు, పసుపు కుంకుమను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకాశపు స్వామి, గొర్రెల శ్రీధర్, పద్మనాభుని మురళి, గురుజు సూరిబాబు, ఎరుబండి సతీష్, దాసరి కృష్ణవేణి, శ్రీరాముల విజయలక్ష్మి, దాట్ల జగన్నాథరాజు, ముప్పిడి రమేష్, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు దాతలు ముందుకు రావాలి

### -ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, జనవరి 22(తెలుగురాష్ట్రం విలేఖరి) :** విద్యార్ధుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు దాతలు ముందుకు రావాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. స్థానిక 9వ డివిజన్ లోని ఆర్?సిఎస్ మిల్స్ మున్సిపల్ కార్పొరేషన్ మోడల్ ప్రాథమిక పాఠశాలకు రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి సిఎసఆర్ నిధులు రూ. 12,00,000 లక్షలతో సమకూర్చిన కంప్యూటర్లు, ప్రింటర్లు, టీవీలు, కుర్చీలతో పాటు నూతనంగా ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణ కళా వేదికను ఆయన విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన అక్కడి నుంచి బయలుదేరి జేఎన్ రోడ్డులోని ఏకేసీ కళాశాల పక్కల ఉన్న ఎన్టీఆర్ పార్కునకు చేరుకుని అక్కడి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి నగర పాలక సంస్థ అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే జేఎన్ రోడ్డులో గుంతలు పూడుస్తున్న పనులను ఆయన టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏకేసీ కళాశాల జంక్షన్ లో ట్రాఫిక్ నకు ఇబ్బందిగా ఉన్న కప్పు సాసర్ ను ఏం చేయాలన్న దానిపై పార్టీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ బర్మా కాలనీలో ఉన్న ప్రైమరీ స్కూల్ అవసరాల కోసం రెప్కో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సి.ఎస్.ఆర్. నిధుల కింద రూ. 12 లక్షల రూపాయలతో అద్భుతమైన కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ స్కూల్లో ఒక వేదిక నిర్మించి దానికి సర్వేపల్లి రాధాకృష్ణ పేరు నామకరణం చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే స్కూల్ కు పెయింటింగ్, కంప్యూటర్లు, ప్రింటర్లు, నాలుగు టీవీలు, డిజిటల్ క్లాస్ రూమ్?లు, టేబుల్స్, కుర్చీలు సమకూర్చడం జరిగిందన్నారు. ఇవన్నీ అందించి పిల్లల అభ్యాసానికి ఉపయోగపడేలా చేశామన్నారు. ఇక నగరంలోని రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం రెండు-మూడు నెలల నుంచి చేపట్టిందన్నారు. ఏవి అప్పారావు రోడ్డు పూర్తిగా మారిపోయిందని, అనేక ప్రాంతాల్లో గుంటలు పూర్తి చేసే పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పుడు జెఎన్ రోడ్డులోనూ గుంటలు పూర్తి చేసే కార్యక్రమం తీవ్రంగా జరుగుతోంది, ఏకేసీ కళాశాల వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు వారి విగ్రహం ఏర్పాటు చేయనున్నామని, అలాగే అదే ప్రాంతంలో ట్రాఫిక్?నకు ఆటంగా ఉన్న కప్పు సాసర్?ను ఏం చేయాలన్న ఆలోచనలు చేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకించలేదని, కానీ సుందరీకరణ పేరుతో గత పాలకులు చేసిన పిచ్చి పనులను తాము ప్రజలకు సౌకర్యవంతంగా సరి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆంధ్ర కేసరి టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఇక్కడ ప్రతిష్ఠిస్తే రాబోయే తరాలకు ఆయన గొప్పతనం తెలుస్తుందన్నారు. గొప్ప చరిత్ర కలిగిన నగరంలో మహనీయుల విగ్రహాలు పెట్టడం మన అదృష్టమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేస్తుందని, నగరంలో జరుగుతున్న పనులన్నీ తమ ఆలోచనలు కాదని... ప్రజల ఆలోచనలు, అవసరాలు తగ్గట్టుగానే చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు, నాయకులు కోసూరి చండీప్రియ, కంటిపూడి రాజేంద్రప్రసాద్, కొల్లి బుజ్జి, ముసిని బాబూరావు, ఉప్పులూరి జానకీ రామయ్య, విశ్వనాథ రాజు, దాస్యం ప్రసాద్, కందికొండ అనంత్, నగర పాలక సంస్థ అధికారులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెంట ఉన్నారు.

# బీజేపీ నుండి నన్ను వేరు చెయ్యలేరు

### -బీజేపీ కంబాల శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, జనవరి 22(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**



తన ద్వారా వేలమంది భారతీయ జనతా పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. నితిన్ నబిన్ నాయకత్వంలో మరింత ఉత్సాహంగా పని చేస్తాం అంటూ బుధవారం రాజమండ్రి మంజీరాలో హోటల్ నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులైన నితిన్ నబిన్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఉత్సాహంగా పని చేస్తామని చెప్పారు. చిన్న వయసులోనే అధికార పార్టీకి జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్?ను నియమించడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించడం గర్వకారణమని అన్నారు.బీజేపీపై ఉన్న అపోహలను తొలగిస్తూ, ఇది అన్ని మతాలకు చెందిన ప్రజల పార్టీ అని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. పార్టీ ఆదేశాల మేరకు రాజానగరం, రంపచోడవరం, జగ్గంపేట నియోజకవర్గాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం రాజమండ్రిలో కూడా అవి కొనసాగుతున్నాయని తెలిపారు.అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే ధూప, దీప, నైవేద్యం లేని దేవాలయాలకు ఆర్థిక సహాయం అందించి నిత్య దీపారాధన జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అనేక దేవాలయాల్లో స్వామి, అమ్మవార్లకు అవసరమైన ఆభరణాల కోసం లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు.తనపై ఓర్వలేక కొందరు దుష్ప్రచారం చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వాటి వివరాలను త్వరలో వెల్లడిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వరసాల ప్రసాద్, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తాం

## -వైకాపా నియోజక ఇంచార్జ్ వడ్డీ రఘురాం






**తాడేపల్లిగూడెం, జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** దివ్యాంగుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కో ఆర్డినేటర్ మేడపాటి వీర వెంకట రాఘవేంద్ర రెడ్డి, వికలాంగుల నియోజకవర్గ అధ్యక్షులు పులిమి లక్ష్మణ రావు వైకాపా నియోజకవర్గ ఇంచార్జ్ వడ్డి రఘురాం నాయుడుని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. వడ్డి రఘురాం నాయుడు ఎటువంటి గర్వంగాని, దర్పముగాని చూపకుండా దివ్యాంగులతో పాటే నేలపై కూర్చుని వారితో ఎంతో ఆప్యాయతగా, ప్రేమగా, గౌరవంగా, నవ్వుతూ పలకరించారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రఘురాం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వడ్డి రఘురాం నాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వికలాంగులపై ప్రత్యేక శ్రద్ధ చూపించేవారన్నారు. సదరన్ సర్టిఫికెట్ ల జారీ, వికలాంగులకు పెన్షన్లు, ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తూ వారికి ఉపాధి కల్పించేందుకు ప్రాధాన్యత అందించే వారన్నారు. వికలాంగుల సమస్యలు ప్రభుత్వానికి తెలిసి వచ్చేలా కృషి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావటం ఖాయమని, ప్రతీ సమస్య పరిష్కారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.కార్యకర్తలకు సముచిత స్థానంనియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని వడ్డీ రఘురాం నాయుడు సూచించారు. పట్టణంలోని పలు వార్డులకు చెందిన వైసీపీ ఇంచార్జ్ లతో ఆయన అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురాం మాట్లాడుతూ ఎవరికి ఏ సమస్య ఉన్న తన వద్దకు నేరుగా రావొచ్చని, నాయకులు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోషానిచ్చారు. ముందుగాపెంటపాడు మండలంలోని పెంటపాడు, పడమర విప్పర్రు, గూడెం మండలంలోని ఎల్.అగ్రహారం గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి వడ్డీ రఘురాం నాయుడికి శు భాకాంక్షలు తెలియజేశారు.

# ఈవీఎంల భద్రతకు చర్యలు

## -జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్



**కాకినాడ, జనవరి 22 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు.గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్ద ఈవీఎం గోదామును ఆయన రెవిన్యూ, ఎన్నికలు, పోలీస్ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. ఈవీఎం గోదాము పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం గోదామును తనిఖీ చేసి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పరిశీలనలో కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ. జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పారిశ్రామిక ప్రగతికి యువత ముందుకు రావాలి..

**-తణుకు నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఈ ప్రవేట్ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధికి అవగాహన సమావేశం నిర్వహణ-**

**జిల్లాలో ప్రభుత్వ భూములు కొరత కారణంగా ప్రభుత్వ సూచనలతో ప్రైవేటు భూములు కలిగిన యజమానులు ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు ముందుకు రావాలి-మహిళలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు పరిశ్రమల స్థాపనకు 45 శాతం సబ్సిడీకి అర్హులు-పారిశ్రామికవేత్తలు పరిశ్రమ స్థాపన వరకు అవసరమైన సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుంది-**

**జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పరచవలసిన అవసరం ఎంతైనా ఉంది**



**తణుకు: జనవరి 22, 2026. (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** తణుకు మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరం నందు గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన ఏపీ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ పాలసీ అమల్లో భాగంగా "ఎం ఎస్ ఎం ఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్స్ డెవలప్మెంట్" సమావేశాన్ని స్థానిక శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణతో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రైతులు, రియల్ ఎస్టేట్ యజమానులు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రైవేట్ పారిశ్రామిక వాడల అభివృద్ధిపై అవగాహన పొంది, పలు ప్రశ్నలకు సమాధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉందని, వ్యవసాయం, ఆక్వా రంగంలో ఉన్న అభివృద్ధి పారిశ్రామికంగా లేదన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ భూములు కొరత ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైవేటు ఇండస్ట్రీస్ పార్క్స్ పాలసీని అనుసరించి నేడు మీ అందరితో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువతకు పరిశ్రమ స్థాపన ఆలోచన ఉన్న ప్రోత్సాహం అవసరం అన్నారు. దీనిని అధిగమించడానికి ప్రైవేటు భూములు కలిగిన యాజమాన్యాలు ముందుకు వస్తే ప్రైవేటు పారిశ్రామిక వాడల అభివృద్ధికి అడుగులు పడతాయన్నారు. తద్వారా యువత ఆలోచనలతో పరిశ్రమలను స్థాపించి జిల్లాను పారిశ్రామికంగా ప్రగతి పథంలో నడిపించవచ్చని తెలిపారు. మన జిల్లాలో ఆక్వా 1.33 లక్షల ఎకరాలు, వ్యవసాయం 2.25 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుంది అన్నారు. అన్ని విధాల ఆర్థికంగా బలంగా ఉన్న మన జిల్లా ఏజెన్సీ జిల్లా అయిన అల్లూరి సీతారామరాజు జిల్లాతో పోలిస్తే ప్రగతి రేటు, తలసరి ఆదాయం తక్కువగా ఉందన్నారు. దీనికి ప్రధాన కారణం పారిశ్రామిక అభివృద్ధి తక్కువగా ఉండటమే అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశ్రమల స్థాపనపై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారని, వేలకోట్ల పెట్టుబడులను పెట్టేందుకు ఒప్పందాలను కూడా చేసుకోవడం జరిగిందన్నారు. మన జిల్లాలో యువతకు పరిశ్రమలను స్థాపించే సత్తా ఉందని, పరిశ్రమల స్థాపనకు యువతను ప్రోత్సహించాలన్నారు. మన రాష్ట్రంలో శ్రీ సిటీ పేరిట 8 వేల ఎకరాలలో 250 పరిశ్రమలతో ప్రైవేటు పారిశ్రామిక వాడను అభివృద్ధి చేయడం జరిగిందని, ఈ పరిశ్రమలలో తిరుపతి, నెల్లూరు, తమిళనాడుకు చెందిన వేలాదిమంది ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. మన జిల్లాలో కూడా 1947 ప్రాంతంలోనే ఆంధ్ర షుగర్స్ ను స్థాపించి పారిశ్రామికంగా ప్రోత్సహించడం మీ అందరికీ తెలిసిందే అన్నారు. ప్రైవేటు భూములతో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 45 శాతం సబ్సిడీని అందించడం జరుగుతుందన్నారు. అలాగే ల్యాండ్ కన్వర్షన్ చార్జెస్, లేఅవుట్ అప్రూవల్, స్టాంపు డ్యూటీ నూరు శాతం మినహాయింపు ఉంటుందని ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తున్నదని, పారిశ్రామికవేత్తలకు ఇబ్బంది లేకుండా పూర్తి సహాయ సహకారాలను అందిస్తున్నామని, ఇకముందు కూడా ఇదే వరవడి కొనసాగుతుందన్నారు.తణుకు నియోజకవర్గం శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందు ఉంచేందుకు జిల్లా కలెక్టర్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వారి సహకారంతో తణుకు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పదంలో నడిపేందుకు పారిశ్రామికంగా అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీ అందరూ సహకారంతో జిల్లాలోనే మొట్టమొదటి ప్రైవేటు పారిశ్రామిక వాడను మన నియోజకవర్గంలో స్థాపిస్తానని మీ అందరి తరపున మాటిస్తున్నానని సభాముఖంగా ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏడు సెక్టార్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కోట్లాది రూపాయల పెట్టుబడితో 16 లక్షల ఉద్యోగాలు కల్పనకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పారిశ్రామిక ప్రగతితో యువతకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. ప్రైవేటు పారిశ్రామిక వాడ స్థాపనతో నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అవగాహన సదస్సులో కొంతమంది ప్రైవేటు భూమి యజమానులు మాట్లాడుతూ చదువుకున్న వారికే సబ్సిడీ ఉంటుందా, రోడ్లు వెడల్పు ఎంత ఉండాలి, మొత్తం భూముల్లో ఎంత భూమి రోడ్లు, గ్రీనరీ, పార్కింగ్కు కు వదలాలి, సబ్సిడీ ఎంత ఇస్తారు, పరిశ్రమల స్థాపనకు ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తారు, తదితర ప్రశ్నలను అడిగి సమాధానాలను తెలుసుకున్నారు. తొలుత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో పారిశుద్ధ్య కార్మికులకు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు చేతుల మీదగా చీరలు, దుప్పట్లు, ఫ్యాంటు, షర్టు బిట్స్, టవల్స్ పంపిణీ చేశారు.ఈ సమావేశంలో ఆర్డీవో ఖతీబ్ కౌసల్ భానో, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె.బాబ్జి, మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, తహసిల్దార్ అశోక్ వర్మ, ప్రైవేటు భూముల యజమానులు, ఔత్సాహిక వేత్తలు, తదితరులు పాల్గొన్నారు.



# భీమవరం వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.




**భీమవరం: జనవరి 22, 2026.(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** భీమవరం పురపాలక సంఘ పరిధిలోని తాడేరు రోడ్డులో ఉన్న భీమవరం వృద్ధుల ఆశ్రమాన్ని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం రాత్రి సందర్శించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులతో జాయింట్ కలెక్టర్ ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, భోజనం, వసతి సౌకర్యాలు గురించి వివరాలు అడిగి తెలుసుకొని వృద్ధులకు దానిమ్మకాయలు, కమలాలు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. వృద్ధులకు అందుతున్న వైద్య సేవలు, పారిశుధ్యం, భద్రత తదితర ఏర్పాట్ల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలో 50 మంది వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారని వారిలో 35 మందికి వృద్ధాప్య పింఛన్లు అందుతున్నాయని, 15 మందికి ఆధార్ కార్డు లేకపోవడం వల్ల రావడం లేదని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఆధార్ కార్డు లేని వారందరికీ ఆధార్ సీడింగ్ పూర్తి చేసి సత్వరమే వారికి ఆధార్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్, విఆర?లను ఆదేశించారు. అదేవిధంగా వృద్ధులకు వైద్య సేవలు అందించేందుకు 104 వాహనం వారంలో రెండుసార్లు వృద్ధాశ్రమానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వృద్ధాశ్రమంలో 365 రోజులు వృద్ధులకు నాణ్యమైన పోషకాహారం, పండ్లు అందిస్తూ వారిని ఆదరిస్తున్న నిర్వాహకులను జాయింట్ కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి 50 వేల రూపాయలు విలువచేసే వాషింగ్ మిషన్ ను వృద్ధుల ఆశ్రమానికి బహుకరించారు.ఈ సందర్భంలో డిప్యూటీ తహసిల్దార్ సురేష్, మోహన్ రావు, రవికుమార్, రాజు, తదితరులు ఉన్నారు.

# పట్టాదారు పాసు పుస్తకాలు వెరిఫికేషన్ వేగవంతం చేయాలి

## -జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం: జనవరి 22,2026.(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పట్టాదారు పాస్ పుస్తకాల వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం భీమవరం మండలం యనమదుర్రు గ్రామాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో రెవిన్యూ అధికారులు, రైతులతో కలిసి మాట్లాడారు. మండలంలో రీ సర్వే పూర్తి అయిన యనమదుర్రు గ్రామంలో ఫిబ్రవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతులకు రాజముద్రతో కొత్త పట్టాదారుపాసు పుస్తకములను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. సంబంధిత అధికారులు పట్టాదారు పాసుపుస్తకాలు వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులతో నేరుగా మాట్లాడారు.రైతుల వద్ద ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను పరిశీలించి, ఈ కేవైసీ వివరాలు సరిగ్గా నమోదైనది, లేనిది అడిగి తెలుసుకున్నారు. రికార్డులు ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాల్లో రైతులకు సంబంధించిన పేర్లు, ఆధార్, ఖాతా పూర్తి సమాచారం కచ్చితంగ ఉన్నవా లేవా సరి చూసుకోవాలని అన్నారు. తప్పులు ఏమైనా ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి సరి చేయించుకోవాలని సూచించారు.రైతుల భూమి వివరాలు, ఆధార్ లింకేజీ, ఖాతా సమాచారం తదితర అంశాల్లో ఎలాంటి తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వెరిఫికేషన్ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జాయింట్ కలెక్టర్ నేరుగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రభుత్వ పథకాలు సకాలంలో రైతులకు అందాలంటే పట్టాదారు పాస్ పుస్తకాల సమాచారం ఖచ్చితంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రభుత్వం భూ హక్కుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంలో ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, వీఆర్వో నాగరాజు, గ్రామ సర్పంచ్ బూరాబత్తుల రామమూర్తి, రైతులు పెచ్చెట్టి నాగేశ్వరరావు, మేకల బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

# కోహ్లీ, రోహిత్‌లతో విభేదాలు..
# ఘాటుగా స్పందించిన గంభీర్..

**గంభీర్ హయాంలో భారత్ ఆసియా కప్, ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పటికీ, టెస్ట్ క్రికెట్‌లో జట్టు ప్రదర్శన పడిపోవడం పెద్ద ఆందోళనగా మారింది. 2026లో టెస్టులు తక్కువగా ఉండటం గంభీర్‌కు కొంత ఊరట కలిగించే విషయమే అయినా, ఒకవేళ టీ20 వరల్డ్ కప్‌లో భారత్ విఫలమైతే ఆయన పదవికి ముప్పు తప్పకపోవచ్చు.**

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నిన్న అర్ధరాత్రి ఓ క్రిప్టిక్ పోస్ట్‌ను షేర్ చేశాడు. ఇందులో ఎవరి పేర్లను ప్రస్తావించకుండానే, తాను చెప్పాలనుకున్నది సూటిగా చెప్పడం గమనార్హం. గత కొన్ని నెలలుగా, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను జట్టు నుంచి తప్పించడానికి గంభీర్ ప్రయత్నిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. వారు టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవ్వాలనే నిర్ణయం వెనుక, అలాగే దేశవాళీ క్రికెట్ ఆడాలనే నిబంధన వెనుక గంభీర్ హస్తం ఉందంటూ సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. టెస్టులు, వన్డేల్లో భారత జట్టు పేలవ ప్రదర్శన చేస్తున్న తరుణంలో, గంభీర్ కావాలనే కోహ్లీ, రోహిత్‌లను జట్టుకు దూరం చేయాలనుకుంటున్నారనే ఆరోపణలు పెరిగాయి.



గతంలో గంభీర్ మాట్లాడుతూ.. "2027 వరల్డ్ కప్‌కు ఇంకా రెండేళ్ల సమయం ఉంది, ఎవరికీ జట్టులో చోటు గ్యారెంటీ కాదు" అని వ్యాఖ్యానించారు. ఇది అందరికీ వర్తించనప్పటికీ, విమర్శకులు మాత్రం దీనిని కోహ్లీ, రోహిత్‌లకు వ్యతిరేకంగా చిత్రీకరించారు. ఈ నేపథ్యంలో, గంభీర్ మొదటిసారిగా పరోక్షంగా ఈ వివాదంపై స్పందించారు.

"దుమారం చల్లారిన తర్వాత, ఒక కోచ్‌కు ఉండే 'అపరిమితమైన అధికారం' గురించి అసలు నిజం అందరికీ అర్థమవుతుంది. అప్పటి వరకు, అత్యుత్తమ ఆటగాళ్లు, నా సొంత వాళ్లైన వారితోనే నన్ను పోల్చడం నాకు వింతగా, విడ్డూరంగా అనిపిస్తోంది," అని శశి థరూర్ చేసిన ఒక పోస్ట్‌కు సమాధానంగా గంభీర్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

**గంభీర్‌కు శశి థరూర్ మద్దతు..**

భారతదేశంలో ప్రధానమంత్రి తర్వాత అత్యంత కష్టమైన పని గంభీర్‌దే అంటూ కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అభివర్ణించారు. నాగ్‌పూర్‌లో భారత్-న్యూజిలాండ్ తొలి టీ20 ప్రారంభానికి ముందు గంభీర్‌ను కలిసిన థరూర్, గంభీర్ ప్రశాంతంగా తన పని తాను చేసుకుపోతున్నారని, ఆయన నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు.

**గంభీర్ ఎదుర్కొంటున్న ఆరోపణలు:**

రోహిత్ -- గంభీర్ మధ్య దూరం: రోహిత్ శర్మ, గంభీర్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయని, ప్రాక్టీస్ సెషన్లలో కూడా వారు ఒకరినొకరు ఎదురుపడటం లేదని వార్తలు వచ్చాయి. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా పర్యటన సమయంలో వీరిద్దరి మధ్య మాటలు పూర్తిగా నిలిచిపోయాయని 'దైనిక్ జాగరణ్' నివేదించింది.

కోహ్లీతో విభేదాలు: ఒకప్పుడు నవ్వుతూ మాట్లాడుకున్న కోహ్లీ, గంభీర్.. ఇప్పుడు కేవలం అవసరమైన మేరకు మాత్రమే మాట్లాడుకుంటున్నారని సమాచారం.

పదవిపై స్పష్టత: డిసెంబర్‌లో దక్షిణాఫ్రికా పర్యటనలో ఓటమి తర్వాత, తాను సొంతంగా తప్పుకోనని, ఒకవేళ బీసీసీఐ నిర్ణయం తీసుకుంటే దానికి గౌరవిస్తానని గంభీర్ స్పష్టం చేశారు.

# 6,6,6,6,4,4,4,4..షేకాడించిన అభిషేక్..
## గురువు మించిన శిష్యుడు

**టీమిండియా యువ సంచలనం అభిషేక్ శర్మ మరోసారి విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిపోయాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న మొదటి టీ20 మ్యాచ్‌లో కివీస్ బౌలర్లను ఉతికి ఆరేశాడు. సిక్సర్ల వర్షం కురిపిస్తూ మైదానాన్ని హోరెత్తించిన అభిషేక్, తన గురువు యువరాజ్ సింగ్ పేరిట ఉన్న ఒక భారీ రికార్డును బద్దలు కొట్టడమే కాకుండా, సిక్సర్ల వేటలో సరికొత్త చరిత్ర సృష్టించాడు.**

టీమిండియా యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ తన మార్క్ పవర్ హిట్టింగుతో న్యూజిలాండ్ బౌలర్ల మీద విరుచుకుపడ్డాడు. నాగ్‌పూర్ వేదికగా జరుగుతున్న మొదటి టీ20లో అభిషేక్ శర్మ కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తన ఇన్నింగ్స్‌లో 4 ఫోర్లు, 4 భారీ సిక్సులు ఉండడం విశేషం. అయితే అక్కడితో ఆగకుండా కివీస్ బౌలర్లను ఆటాడుకున్న ఈ పంజాబ్ యంగ్ సెన్సేషన్.. మొత్తం 35 బంతుల్లో 84 పరుగులు చేశాడు. ఇందులో 5 ఫోర్లు, 8 సిక్సర్లు ఉన్నాయి. కేవలం 16 పరుగుల తేడాతో కేవలం 16 పరుగుల తేడాతో సెంచరీ మిస్ అయినప్పటికీ, అభిషేక్ ఆడిన ఈ ఇన్నింగ్స్ కివీస్ జట్టును కోలుకోలేని దెబ్బ తీసింది.

ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో అభిషేక్ తన గురువు, మెంటార్ అయిన యువరాజ్ సింగ్ రికార్డును బద్దలు కొట్టాడు. టీ20 ఇంటర్నేషనల్స్ లో అత్యధిక సిక్సర్లు బాదిన టీమిండియా ఆటగాళ్ల జాబితాలో అభిషేక్ ఇప్పుడు యువరాజ్ (74 సిక్సర్లు)ను దాటేశాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. యువరాజ్ సింగ్ 51 ఇన్నింగ్స్‌లలో



74 సిక్సర్లు కొట్టగా, అభిషేక్ శర్మ కేవలం 33 ఇన్నింగ్స్‌లలోనే 81 సిక్సర్లను చేరుకున్నాడు. అంటే యువరాజ్ కంటే 18 ఇన్నింగ్స్ ముందే ఈ ఘనత సాధించి తన సిక్స్ హిట్టింగ్ పవర్‌ను ప్రపంచానికి చాటాడు.

ప్రస్తుతం భారత్ తరపున టీ20ల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన వారిలో అభిషేక్ 6వ స్థానానికి చేరుకున్నాడు. రోహిత్ శర్మ (205 సిక్సర్లు) అగ్రస్థానంలో ఉండగా, సూర్యకుమార్ యాదవ్ (156), విరాట్ కోహ్లీ (124), హార్దిక్ పాండ్యా (106), కేఎల్ రాహుల్ (99) వరుసగా ఐదు స్థానాల్లో ఉన్నారు. రాబోయే మ్యాచుల్లో అభిషేక్ ఇలాగే రెచ్చిపోతే కేఎల్ రాహుల్ రికార్డు కూడా త్వరలోనే మాయమయ్యే అవకాశం ఉంది. ఈ ఇన్నింగ్స్ తర్వాత అభిషేక్ అవుట్ అయి పెవిలియన్ కు చేరుతున్నప్పుడు సెంచరీ మిస్ అయిన బాధ అతని ముఖంలో స్పష్టంగా కనిపించింది. 2026 టీ20 ప్రపంచకప్‌కు అభిషేక్ శర్మను జట్టులోకి తీసుకోవడం సరైన డెసిషన్ అని ఈ మ్యాచ్ మరోసారి నిరూపించింది. భారత జట్టుకు అద్భుతమైన ఆరంభం అందించడంలో అభిషేక్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. అతను క్రీజులో ఉన్నంతసేపు పరుగుల వరద పారడం ఖాయం. మెగా టోర్నీలో కూడా అభిషేక్ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే టీమిండియాకు మరోసారి ట్రోఫీ దక్కడం ఖాయమని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

# టీం హోటల్‌లో రోహిత్ శర్మ చేయి పట్టుకుని లాగిన మహిళ..
## అసలు మ్యాటర్ తెలిస్తే, కన్నీళ్లే..

**టీమిండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ ప్రస్తుతం తన ఫ్యామిలీతో సమయం కేటాయిస్తున్నాడు. న్యూజిలాండ్ జట్టుతో వన్డే సిరీస్ ముగిసిపోవడంతో ఈ దిగ్గజం ఇంటికి చేరుకున్నాడు. అయితే, 3వ వన్డే ముగిసిన తర్వాత హోటల్ గదికి చేరుకునేప్పుడు జరిగిన ఓ సీన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనంగా మారింది.**

టీమిండియా సీనియర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ ప్రస్తుతం రెస్ట్ మోడ్ లోకి వెళ్లారు. భారత్ వర్సెస్ న్యూజిలాండ్ వన్డే సిరీస్ ముగియడంతో వీరిద్దరు ప్రస్తుతం ఐపీఎల్ కోసం సన్నద్ధం కానున్నారు. అయితే, ఇండోర్ లో జరిగిన మూడో వన్డే సందర్భంగా ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. భారత జట్టు మ్యాచ్ ముగిసిన తర్వాత హోటల్‌లోకి ఎంట్రీ ఇస్తోన్న సమయంలో రోహిత్ శర్మ వద్దకు ఓ మహిళ సడన్ గా దూసుకొచ్చింది. ఆయన చేయి పట్టుకుని లాగడంతో ఒక్కసారిగా రోహిత్ శర్మ షాక్ కు గురయ్యాడు. వెంటనే భద్రతా సిబ్బంది జోక్యం చేసుకోవడంతో పరిస్థితిని సర్దుమణిగింది.

**సహాయం ఆవేదన..**

కాగా, ఈ మహిళను సరిత శర్మగా గుర్తించారు. ఇలా చేయడం వెనుక గల కారణాన్ని ఆమె వివరిస్తూ.. తన కుమార్తె అనిక ప్రాణాలను కాపాడుకోవాలనే తపనతోనే అలా చేశానని చెప్పుకొచ్చింది. అనిక తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతోందని, ఆమె ప్రాణాలను కాపాడేందుకు అత్యవసరంగా ఓ ఇంజెక్షన్ ఇవ్వాలని, దాని ధర సుమారు 9 కోట్ల రూపాయలని, దానిని అమెరికా నుంచి తెప్పించాలని డాక్టర్లు చెప్పినట్లు తెలిపారు.




**విరాళాలతో రూ. 4.1 కోట్లు..**

ఇప్పటివరకు విరాళాలతో సుమారు 4.1 కోట్ల రూపాయలు సేకరించామని, మిగిలిన నిధుల కోసం రోహిత్ శర్మ లేదా విరాట్ కోహ్లీ వంటి వారు సహాయం చేస్తారనే ఆశతో అక్కడికి వచ్చినట్లు సరిత వెల్లడించారు.

**ప్లీజ్ కాపాడండి..**

"నా కూతురు పరిస్థితి చాలా విషమంగా ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గారు పిల్లలకు సహాయం చేస్తారని తెలిసి వారిని కలవడానికి ప్రయత్నించాను. ఆ ఆవేదనలో రోహిత్ శర్మ చేయి పట్టుకున్నాను. నా ఉద్దేశ్యం సెల్ఫీలు తీసుకోవడం లేదా వారిని ఇబ్బంది పెట్టడం కాదు, కేవలం నా బిడ్డను కాపాడుకోవడమే. నా చర్యకు క్షమాపణలు కోరుతున్నాను" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది ఆటగాళ్ల భద్రతపై ఆందోళన కలిగించినప్పటికీ, ఆ తల్లి పడుతున్న కష్టాన్ని చూసి నెటిజన్లు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. దీనిపై క్రికెట్ బోర్డు లేదా రోహిత్ శర్మ ఇంకా అధికారికంగా స్పందించలేదు.

# అక్కడా ఫెయిల్..ఇక్కడా ఫెయిల్..
## ఇలా అయితే ఎలా భయ్యా..

**గుజరాత్? జెయింట్స్? పై పైకి..**
**ఒక్క గెలుపుతో 2వ స్థానానికి**
**యుపి వారియర్స్?పై ఘన విజయం**
**మహిళల ప్రీమియర్? లీగ్?**

వడోదర: మహిళల ప్రీమియర్? లీగ్?(డబ్ల్యుపిఎల్?) నిర్ణయాత్మక మ్యాచ్?లో గుజరాత్? జెయింట్స్? సమిష్టిగా రాణించింది. కోటాంబిలోని బిసిఎ స్టేడియంలో గురువారం జరిగిన మ్యాచ్?లో గుజరాత్? జట్టు 45 పరుగుల తేడాతో యుపి వారియర్స్?ను ఓడించి 2వ స్థానానికి ఎగబాకింది. తొలిగా బ్యాటింగ్?కు దిగిన గుజరాత్? జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 153పరుగులు చేయగా.. అనంతరం యుపి వారియర్స్? 17.3 ఓవర్లలో 108 పరుగులకే కుప్పకూలింది. ఈ గెలుపుతో గుజరాత్? జట్టు 6పాయింట్లతో 2వ స్థానానికి ఎగబాకింది. యుపి జట్టులో లిచ్?ఫీల్డ్?(32), ట్రయాన్?(21), కెప్టెన్? లానింగ్?(14) మాత్రమే రెం డంకెల స్కోర్? చేశారు. గుజరాత్? బౌలర్లు రాజేశ్వరి గైక్వాడ్?కు మూడు, రేణుకా సింగ్?, సోఫీ డివైన్?కు రెండేసి, కశ్వీ గౌతమ్?, గార్డినర్?కు ఒక్కో వికెట్? దక్కాయి.

అంతకుముందు యుపి వారియర్స్? బౌలర్లు సమిష్టిగా కదం తొక్కారు. క్రాంతి గాడ్?, ఎక్లేస్టోన్?కి తోడు దీప్తి శర్మ, ట్రాయన్? కూడా రాణించడంతో తొలిగా బ్యాటింగ్?కు దిగిన గుజరాత్? జట్టు నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 8వికెట్ల నష్టానికి 153పరుగులే చేయగల్గింది. టాస్? ఓడి బ్యాటింగ్?కు దిగిన



గుజరాత్?కు శుభారంభం దక్కలేదు. వాట్?-హెడ్జే, అనుష్క శర్మలను స్వల్ప స్కోర్లకే క్రాంతి గాడ్? పెవీలియన్?కు పంపింది. ఆ తర్వాత కెప్టెన్? గార్డినర్?ను దీప్తి శర్మ ఔట్? చేయడంతో గుజరాత్? జట్టు 65 పరుగులకే 3వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో మరో ఓపెనర్? బెత్? మూనీ(38), సోఫీ ఎక్లేస్టోన్?(50) బ్యాటింగ్?లో రాణించారు. వీరిద్దరూ క్రీజ్?లో ఉన్నంతసేపు స్కోర్?బోర్డు పరుగులు పెట్టింది. ఆ తర్వాత మూనీని ఎక్లేస్టోన్? ఔట్? చేయడంతో లోయర్? ఆర్డర్? బ్యాటర్ల సాయంతో సోఫీ డివైన్? అర్ధసెంచరీ పూర్తి చేసుకుంది. చివరి వరకు క్రీజ్?లో నిలిచిన డివైన్? 42బంతుల్లో 2ఫోర్లు, 3సిక్సర్ల సాయంతో అర్ధసెంచరీ చేసింది. యుపి బౌలర్లు క్రాంతి గాడ్?, ఎక్లేస్టోన్?కు రెండేసి, దీప్తి శర్మ, ట్రయాన్?, ఆశా శోభనకు ఒక్కో వికెట్? దక్కాయి. ప్లేయర్? ఆఫ్? ది మ్యాచ్? సోఫీ డివైన్?కు దక్కింది.

# బంగారం లాంటోడిని తీసేసి, ఐరెన్ లెగ్‌ను తెచ్చుకున్నారేంది గంభీర్..

## టీమిండియా మాజీ ప్లేయర్

**టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్మన్ గిల్ సారథ్యంలో ఆడిన రెండు వన్డే సిరీస్‌ల్లోనూ ఓటమి ఎదురైంది. దీంతో గిల్‌ను కెప్టెన్సీ నుంచి తీసేయాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. అలాగే, రోహిత్ శర్మకు తిరిగి వన్డే కమాండ్ ఇవ్వాలనే డిమాండ్ కూడా వినిపిస్తోంది.**

భారత వన్డే జట్టు కెప్టెన్సీ బాధ్యతల నుంచి శుభ్‌మన్ గిల్‌ను తొలగించి, తిరిగి రోహిత్ శర్మను నియమించాలని మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజ×) కి సూచించారు. 2025, అక్టోబర్ 4న రోహిత్ స్థానంలో గిల్ కెప్టెన్ అయ్యాడు. అయితే, గిల్ నాయకత్వంలో ఆడిన రెండు వన్డే సిరీస్‌లలోనూ భారత్ ఓటమి పాలైంది.

అక్టోబర్ 19, 2025న ఆస్ట్రేలియాలో గిల్ తన కెప్టెన్సీ ప్రయాణాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. అక్కడ వరుస ఓటముల తర్వాత, సిడ్నీలో రోహిత్ సెంచరీ చేయడంతో భారత్ వైట్‌వాష్ ప్రమాదం నుంచి తప్పించుకుంది. అనంతరం మెడ గాయం కారణంగా దక్షిణాఫ్రికాతో జరిగిన హోమ్ సిరీస్‌కు గిల్ దూరమయ్యాడు. గత వారం న్యూజిలాండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మళ్ళీ కెప్టెన్‌గా వ్యవహరించిన గిల్, జట్టుకు 1-2తో ఘోర ఓటమిని మిగిల్చాడు.




న్యూజిలాండ్ ద్వితీయ శ్రేణి జట్టు చేతిలో భారత్ ఓడిపోవడంతో గిల్ కెప్టెన్సీపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో 'ఇన్‌సైడ్ స్పోర్ట్' (×అంఱఅనమాజూశీతీ) తో జరిగిన సంభాషణలో గిల్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించాలా అని అడిగిన ప్రశ్నకు తివారీ అవునని సమాధానమిచ్చాడు.

"అవును, ఖచ్చితంగా తొలగించాలి. తప్పును సరిదిద్దుకోవడానికి ఇంకా సమయం ఉంది కాబట్టే నేను ఈ సూచన చేస్తున్నాను. ఇది కేవలం ఏదో ఒక ద్వైపాక్షిక సిరీస్ లేదా సాధారణ టోర్నమెంట్ గురించి కాదు, ఇది వరల్డ్ కప్ గురించి," అని తివారీ తెలిపాడు. రోహిత్ శర్మ కెప్టెన్‌గా ఉండి ఉంటే న్యూజిలాండ్ చేతిలో భారత్ ఓడిపోయేది కాదని ఆయన అభిప్రాయపడ్డాడు.

"రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించాల్సిన అవసరం ఏముంది రోహిత్ గనుక ఈరోజు వన్డే జట్టును నడిపించి ఉంటే, ఫలితం ఖచ్చితంగా మరోలా ఉండేది. ఆయన సారథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పుడు జట్టు సరైన దిశలోనే వెళ్తోందని నేను భావిస్తున్నాను," అని ఆయన పేర్కొన్నాడు. "ప్రస్తుతం శుభ్‌మన్ కంటే రోహిత్ కొంచెం కాదు, చాలా మెరుగైన కెప్టెన్. అందుకే ఆయన అంత విజయవంతమయ్యాడు. శుభ్‌మన్ కెప్టెన్సీలోనూ మీరు వరల్డ్ కప్ గెలవవచ్చు, కానీ ఇద్దరినీ పోల్చి చూస్తే.. రోహిత్ కెప్టెన్‌గా ఉంటే గెలిచే అవకాశాలు 85 నుంచి 90 శాతం వరకు ఉంటాయి. గిల్ కంటే రోహిత్ నాయకత్వంలోనే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఒప్పుకుంటారు," అని తివారీ తన తెలిపాడు.

తెలుగురాష్ట్రం దినపత్రిక


## రౌడీ ఫ్యాన్స్ ఆకలి తీర్చేలా వీడీ 14 సినిమా




హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సంకృత్యన్ లది సూపర్ హిట్ కాంబినేషన్. వీరు కలిసి చేసిన టాక్సీవాలా సినిమా ఘనవిజయం సాధించింది. ఇప్పుడు ఈ క్రేజీ కాంబోలో వీడీ 14 సినిమా తెరకెక్కుతోంది. ఈ నేపథ్యంలో ఈ సారి తమ హీరో విజయ్ దేవరకొండ కు మంచి హిట్ మూవీ ఇవ్వాలంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా డైరెక్టర్ రాహుల్ కు రిక్వెస్ట్స్ పంపుతున్నారు. రీసెంట్ గా యశ్వంత్ అనే విజయ్ దేవరకొండ ఫ్యాన్ తమ హీరోకు మెమొరుబల్ మూవీ ఇవ్వాలటూ హార్ట్ టచింగ్ రిక్వెస్ట్ ఒకటి పంపారు. ఆ అభిమాని రిక్వెస్ట్ కు స్పందించిన రాహుల్ సంకృత్యన్ 'మీ అభిమానులందరి ఆకలి తీర్చేలా వీడీ 14 ఉంటుంది..' అంటూ ప్రామిస్ చేశారు. విజయ్ అభిమానికి స్పందిస్తూ రాహుల్ ఇచ్చిన రిప్లైతో ఈ క్రేజీ ప్రాజెక్ట్ పై మరింత హైప్ క్రియేట్ అవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామా కథతో దర్శకుడు రాహుల్ సంకృత్యన్ వీడీ 14 చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో రశ్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది.

## చిన్న సినిమాలకు ప్రోత్సాహకాలు శ్రీనివాస నాయక్?



రాష్ట్రంలో నిర్మించే చిన్న సినిమాలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల ప్రోత్సాహకాలు, రాయితీలు అందిస్తోందనీ, వాటిని సద్వినియోగం చేసుకోవా లని రాష్ట్ర చలనచిత్ర టెలివిజన్?, నాటకరంగ అభివృద్ధి సంస్థ (ఎపిఎస్?ఎఫ్?టివిటిడిసి) జనరల్? మేనేజర్? ఎం.శ్రీనివాస నాయక్? కోరారు. విజయవాడలోని ఎఫ్?డిసి కార్యాలయంలో ఆయన్ను 'స్పిరిట్?' (ఈజ్? నాట్? వన్?) నిర్మాత చెన్నెబోయిన వెంకటనర్సమ్మ, వెంకటేశ్వర్లు దంపతులు కలిశారు. సినిమా వివరాలు తెలుసుకున్న అనంతరం శ్రీనివాసనాయక్? మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మించే సినిమాలకు రూ.10 లక్షల వరకూ రాష్ట్ర ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. షఉటింగ్?లకు కూడా ప్రోత్సాహకాలు ఉంటా యన్నారు. మాతంగుల దుర్భర జీవితాలను ప్రతిబింబించేలా సామాజిక ఇతివృత్తంతో సినిమా తీయటం ఎంతో సాహసోపేతమన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన వెంకటనర్సమ్మ సినిమారంగంలోకి ప్రవేశించి చేయటం, అందులోనూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఫేమస్? కావటం ముదావహమన్నారు. రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ సినిమాకు సహాయ సహకారాలు అందేలా కృషిచేస్తానని హామీఇచ్చారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖామంత్రి, ఎఫ్?డీసీ ఎండీల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఎఫ్?డిసి మేనేజర్? చల్లా శ్రీనివాస్? చిత్ర యూనిట్?ను అభినందించిన వారిలో ఉన్నారు.

## సీక్వెల్‌లో నేను లేను



'ఈ నగరానికి ఏమైంది' సినిమాతో 'కార్తీక్?'గా సుపరిచితుడైన నటుడు సుశాంత్? రెడ్డి త్వరలో పట్టాలెక్కనున్న ఈ చిత్ర సీక్వెల్? 'జుచీజు =వజూమ్ఘ్వ' నుండి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. సోషల్? మీడియాలో ఆయన షేర్? చేసిన ఎమోషనల్? నోట్?లో ఇలా రాసుకొచ్చారు. 'ఈ నగరానికి ఏమైంది చిత్రం నా గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. నటుడిగా కొనసాగాలనే నా ప్రయాణంలో విధి నన్ను వెక్కిరించింది' అంటూ సుశాంత్? తన ఆవేదనను పంచుకున్నారు. సినిమా విడుదలై 8 ఏళ్లు గడుస్తున్న తరుణంలో, వ్యక్తిగత జీవితానికి, వృత్తిపరమైన సినిమా జీవితానికి మధ్య సమతుల్యం కుదరకపోవడం వల్లే తాను ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. నటనపై ఎంతో ఇష్టం ఉన్నప్పటికీ, తప్పనిసరి పరిస్థితుల దృష్ట్యా 'కార్తీక్?' పాత్ర నుండి తప్పుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

## ప్రేక్షకులకు 'ప్రేమ మధురం' పంచాలి



'ప్రేమ పేరుతో వచ్చిన అనేక సినిమాలు బాక్సాఫీసు వద్ద విజయాన్ని అందుకున్నాయి. ప్రేమ అనేది ఆప్యాయతకు ప్రతిరూపం. ప్రేమలో రూపాలు అనేకం ఉంటాయి. ఏదైనా ప్రేమ మధురంంగానే ఉంటుంది. యువతను ఆకట్టుకునేలా సరికొత్త ప్రేమకథతో తెరకెక్కుతున్న సినిమా 'ప్రేమ మధురం'. లోతైన కథతో తెరకెక్కనున్న ఈ సినిమా త్వరలోనే షఉటింగ్? ప్రారంభించి, పూర్తిచేసుకుని బాక్సాఫీసు వద్ద విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాం. కొత్తగా సినిమాలు తీయడానికి వస్తున్న వారికి మా సపోర్ట్? ఎల్లవేళలా ఉంటుంది. చిన్నా పెద్దా తేడా లేకుండా కథ నచ్చితే ప్రేక్షకులు సినిమాను హిట్? చేస్తున్నారు. ఈ సినిమా కథ విన్నాం. చాలా బాగుంది. ఖచ్చితంగా ఈ సినిమా కూడా హిట్? అవుతుందనే నమ్మకం కల్గింది. మా చాంబర్? తరపున మంచి ప్రోత్సాహాన్ని అందజేస్తాం' అని తెలుగు ఫిల్మ్? ఛాంబర్? ట్రెజరర్? ముత్యాల రాందాస్?, జాయింట్? సెక్రటరీ మోహన్? వడ్లపట్ల, నిర్మాత జె.వి.మోహన్?గౌడ్? అన్నారు. హైదరాబాద్?లోని ఫిల్మ్? ఛాంబర్? ప్రివ్యూ థియేటర్?లో ఈ సినిమా టైటిల్? లోగోను వారు విడుదల చేసి మాట్లాడారు. జెఎల్? 14 రీల్? సినిమా ప్రొడక్షన్?, ఎన్?జిఆర్? సినిమా ప్రొడక్షన్స్? బ్యానర్లపై తెరకెక్కుతున్న ఈ సినిమాలో చంటి, దాక్షాయణి, సంధ్య, సుష్మా జోడీగా నటిస్తున్నారు. పరకోటి బాలాజీ దర్శకత్వంలో షేక్? జలీల్?, స్వామిదాస్? నాగరత్నం సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ఏలూరు పరిసర ప్రాంతాల్లో ఈ సినిమా షఉటింగ్? ప్రారంభం కానుంది. నిర్మాత, నటుడు వింజమూరి మధు, జబర్దస్త్? నటులు గడ్డం నవీన్?, పంచ్? ప్రసాద్?, గరుడా రవీంద్ర, కోటేశ్వరరావు సినిమా సక్సెస్? కావాలని కోరుకుంటూ, చిత్ర యూనిట్?కు శుభాకాంక్షలు తెలిపారు. చంటి, దాక్షాయణి, సంధ్య, సుష్మా, వింజమూరి మధు, గడ్డం నవీన్?, పంచ్? ప్రసాద్? తారాగణం.

## వేసవికి ఉస్తాద్ భగత్‌సింగ్?



కథానాయకుడు పవన్? కళ్యాణ్? నటిస్తున్న 'ఉస్తాద్? భగత్? సింగ్?' సినిమా వచ్చే వేసవిలో విడుదల కానుంది. శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలు. హరీశ్? శంకర్? దర్శకత్వం వహిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్? ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే పవన్?కళ్యాణ్? పాత్రపై షఉటింగ్? పూర్తయినట్లుగా సమాచారం. ప్రస్తుతం పోస్ట్?ప్రొడక్షన్? పనులు వేగంగా జరుగుతున్నాయి. ఏప్రిల్? 23 లేదా 24 తేదీల్లో థియేటర్లలో విడుదల చేయటానికి నిర్మాతలు ప్రయత్నాలు చేస్తున్నారు. సంక్రాంతికి వచ్చిన 'మన శంకర వర ప్రసాద్? గారు' సినిమాలో చిరంజీవి చేసిన హుక్?స్టెప్స్? బాగా వైరల్? అయ్యాయి. ఇదే ట్రెండ్?ను 'ఉస్తాద్? భగత్? సింగ్?'లో పవన్? కళ్యాణ్?తో నిర్మాతలు చేయించటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. చంద్రబోస్?, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్?, హరీష్?శంకర్?లు ఈ పాటకోసం డిజైన్? చేశారు. ఈ ఫొటోలు సోషల్? మీడియాలో ఇప్పుడు ట్రెండింగ్?లో ఉన్నాయి.

## ఈ నగరానికి ఏమైంది'

### సీక్వెల్‌లో సూపర్ 'హిట్' యాక్టర్ శ్రీనాథ్ మాగంటి



టాలీవుడ్ ఇండిస్ట్రీలోని యంగ్ అండ్ ట్యాలెంటెడ్ ఆర్టిస్టుల్లో శ్రీనాథ్ మాగంటి పేరు తప్పకుండా వినిపిస్తుంది. 'హిట్?' ఫ్రాంచైజీలో అభిలాష్? పాత్రలో ఆయన నటన పలు ప్రశంసలు అందుకుంది. 'లక్కీ భాస్కర్'లోనూ సూరజ్? పాత్రలో ఆకట్టుకున్నారు. ఈ ట్యాలెంటెడ్? ఆర్టిస్ట్ తెలుగుకు మాత్రమే పరిమితం కాలేదు. సందీప్? రెడ్డి వంగా డైరెక్ట్? చేసిన 'యానిమల్?'తో బాలీవుడ్?లోనూ సత్తా చాటారు. ఆ సినిమాలో రష్మిక బ్రదర్? రోల్? చేశారు. ఇప్పుడు శ్రీనాథ్? మాగంటి క్రేజీ ప్రాజెక్టులో హీరోగా నటించనున్నారు. తరుణ్? భాస్కర్? డైరెక్ట్? చేసిన కల్ట్? ఫిల్మ్? 'ఈ నగరానికి ఏమైంది'. ఆ సినిమా సీక్వెల్? స్క్రిప్ట్? వర్క్? పూర్తి అయ్యింది. నలుగురు స్నేహితుల చుట్టూ నడిచే కథతోహె'ఈ నగరానికి ఏమైంది' తీశారు తరుణ్? భాస్కర్?. ఆయన జీవితంలో జరిగిన సంఘటనలు, స్నేహం నేపథ్యంలో సినిమా తెరకెక్కించారు. 'ఈ నగరానికి ఏమైంది 2' స్క్రిప్ట్? కూడా రియల్? లైఫ్? ఇన్సిడెంట్స్? బేస్? చేసుకుని రాశారు. అందులో శ్రీనాథ్? మాగంటి ఓ ప్రధాన పాత్ర చేస్తున్నారు. హీరోల్లో ఆయన కూడా ఒకరు. 'ఈ నగరానికి ఏమైంది' సినిమాలో కార్తీక్? పాత్ర పోషించిన సుశాంత్?, 'ఈ నగరానికి ఏమైంది 2'లో నటించడం లేదని తరుణ్? భాస్కర్? తెలిపారు. సుశాంత్? లేకపోయినా కార్తీక్? ప్రయాణం కొనసాగుతుందని చెప్పారు. ఇప్పుడు ఆ రోల్? శ్రీనాథ్? మాగంటి చేస్తున్నారా? వెయిట్? అండ్? సి. తరుణ్? భాస్కర్? అఫీషియల్? అనౌన్స్?మెంట్? కోసం వెయిట్? చేయాల్సిందే.

## ప్రముఖ గాయని ఎస్.జానకి కుమారుడు మృతి



ప్రముఖ గాయని ఎస్?.జానకి కుమారుడు మురళీకృష్ణ (65) మరణించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో గురువారం ఉదయం మరణించారు. భరతనాట్యంలో ప్రావీణ్యం ఉన్న మురళీకృష్ణ పలు తెలుగు, మలయాళ సినిమాల్లో నటించారు. 'వినాయకుడు', 'మల్లెపువ్వు' చిత్రాల్లో కనిపించారు. 'కూలింగ్? గ్లాస్?' అనే మలయాళ చిత్రానికి రచయితగానూ వర్క్? చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ విషయాన్ని గాయని చిత్ర ఫేస్?బుక్ పోస్ట్ ద్వారా తెలిపారు. మురళీకృష్ణ మరణం తనను షాక్?కు గురిచేసిందని గాయని చిత్ర విచారం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## సినిమాలోకి సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్



ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ యామినీ ఈఆర్ ను హీరోయిన్ గా పరిచయం చేస్తున్నారు టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ రతన్ రిషి. ఆయన గతంలో రూపొందించిన ఉత్తర, ఆర్టిస్ట్ మూవీస్ మంచి ఫిలింమేకర్ గా పేరు తీసుకొచ్చాయి. ప్రస్తుతం తన మూడో చిత్రంగా యామినీ ఈఆర్ తో హీరోయిన్ సెంట్రిక్ మూవీ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో కాళకేయ ప్రభాకర్, అజయ్ ఘోష్ విలన్స్ గా నటిస్తున్నారు. ఈ మూవీలో ఎంతో స్పెషల్ గా, ఇంట్రెస్టింగ్ గా ఉండే హీరోయిన్ తండ్రి పాత్ర కోసం 90'ం హీరోల్లో ఒకరిని సంప్రదిస్తున్నారు. ఈ సినిమా పోస్టర్ ను ఇటీవల సంక్రాంతి పండుగ విశెస్ తో రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఉన్న ఈ సిస్టమ్, సొసైటీలో జరిగే ప్రేమ కథతో మూవీ రూపొందుతున్నట్లు పోస్టర్ ద్వారా వెల్లడైంది. పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి 14న టైటిల్ అనౌన్స్ చేయబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. టెక్నికల్ టీమ్ ను త్వరలోప్రకటించనున్నారు. నటీనటులు -- యామినీ ఈఆర్, కాళకేయ

## రేపు ఓటీటీ తెరపైకి వచ్చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్!

### 'మార్క్' గా కిచ్చా సుదీప్

ఈ నెల 23 నుంచి హాట్ స్టార్ లో కిచ్చా సుదీప్ కి తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంది. అందువల్లనే అతని కన్నడ సినిమాలు తెలుగులోను విడుదలవుతూ ఉంటాయి. అలా కన్నడలో ఈ మధ్య కాలంలో ఆయన చేసిన 'మార్క్' సినిమా కూడా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించిన ఈ సినిమా, కన్నడలో డిసెంబర్ 25వ తేదీన విడుదలైంది. త్యాగరాజన్ నిర్మించిన ఈ సినిమా అక్కడ 50 కోట్లకి పైగా వసూళ్లను రాబట్టింది. జనవరి 1వ తేదీన ఈ సినిమా తెలుగు వెర్షన్ ను ఇక్కడి థియేటర్స్ లో రిలీజ్ చేశారు. అయితే పెద్దగా పబ్లిసిటీ లేకపోవడం వలన, ఈ సినిమాను గురించి ఇక్కడ పట్టించుకున్నవారు లేరు. అలాంటి ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ద్వారా పలకరించడానికి సిద్ధమవుతోంది. ఈ నెల 23వ తేదీ నుంచి జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. షైన్ టామ్ చాకో .. నవీన్ చంద్ర .. విక్రాంత్ .. యోగిబాబు ముఖ్యమైన పాత్రలను పోషించారు. మార్కండేయ ఒక పోలీస్ ఆఫీసర్. అయితే కొన్ని కారణాల వలన ఆయన సస్పెన్షన్ లో ఉంటాడు. అయితే 'మార్క్'గా ఆయన రౌడీల ఆటకట్టిస్తూనే ఉంటాడు. ఈ నేపథ్యంలోనే ఆయన ఒక మాఫియా ముఠాతో పెట్టుకోవలసి వస్తుంది. అప్పటి నుంచి ఆయన మరిన్ని సవాళ్లను ఎదుర్కోవలసి వస్తుంది. అప్పుడు మార్క్ ఏం చేస్తాడు? తనకి ఎదురైన అవరోధాలను ఎలా అధిగమిస్తాడు? అనేది కథ. అజనీష్ లోక్ నాథ్ నేపథ్య సంగీతం .. యాక్షన్ సీన్స్ ఈ సినిమాకి హైలైట్ గా నిలిచాయనే ఒక టాక్ కన్నడ థియేటర్ల దగ్గర వినిపించింది.




TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339